



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 251 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 18 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :251 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 18 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ్

- ఇటీవల అమరావతి వచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీ వచ్చి నన్ను ఎందుకు కలవడంలేదు అంటూ లోకేశ్ పై చిరుకోపం
- కుటుంబ సమేతంగా వెళ్లి మోదీని కలిసిన లోకేశ్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. శనివారం సాయంత్రం నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దేశ రాజధాని దిల్లీకి చేరుకున్నారు. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశం ప్రధానమంత్రి ఆహ్వానం మేరకే జరిగినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించిన విషయం విదితమే. ఆ పర్యటన సందర్భంగా, నారా లోకేశ్‌ను దిల్లీ వచ్చి తనను కలవాల్సిందిగా ప్రధాని సూచించారు. ఈ నేపథ్యంలోనే, లోకేశ్ ఇవాళ తన కుటుంబ సభ్యులతో కలిసి దిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, లోకేశ్ దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుమారుడు, చిన్నారి దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. కుటుంబపరమైన విషయాలతో పాటు, ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు కూడా వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.



# అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ తోడ్పడాలన్న సీఎం చంద్రబాబు
- రాయలసీమలో ఫ్యాక్షనిజానికి ఇకపై తావులేదని వెల్లడి
- సీమకు పరిశ్రమలు తెచ్చి, ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ



**పెన్ పవర్ డెస్క్:**స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌ను సందర్శించి రైతులు, పారిశుధ్య కార్మికులతో ముచ్చటించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పలు కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రకటించారు. నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని, అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పానని చంద్రబాబు తెలిపారు. ఇప్పటి వరకూ

వివరాలు 2లో..

## కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం

వివరాలు 2లో..



## మరోసారి మానవత్వం చాటుకున్న అనిత



- విశాఖలోని తాడిచెట్లపాలెం వద్ద రోడ్డు ప్రమాదం
- అచేతన స్థితిలో ఉన్న యువకుడిని గమనించి కాన్వాయ్ ఆపించిన అనిత
- తక్షణమే ఆసుపత్రికి తరలించాలని పోలీసులకు ఆదేశం

వివరాలు 2లో..

## నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

- జేమ్స్ కోమీ తన హత్యకు కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపణ
- '86 47' కోడ్‌తో కోమీ ఇన్‌స్టా పోస్ట్... ఆ తర్వాత డిలీట్
- కోమీ ఒక "బ్యాడ్ కాప్" అని ట్రంప్ ఘాటు విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేమ్స్ కోమీ ఒక 'బ్యాడ్ కాప్' (చెడ్డ పోలీసు అధికారి) అని ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వివరాలు 2లో..

## మీకు అనవసరం.. దూరంగా ఉండండి

- ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణపై స్టార్మర్ అల్టిమేటంపై మాస్కో ఆగ్రహం
- కాల్పులు ఆపకపోతే పుతిన్ మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న స్టార్మర్
- స్టార్మర్ బెదిరింపులు బాధ్యతారహితమన్న రష్యా రాయబార కార్యాలయం
- శాంతి చర్చల్లో బ్రిటన్‌కు సంబంధం లేదని స్పష్టం చేసిన రష్యా
- గతంలో చర్చలను అడ్డుకున్నది లండనేనని మాస్కో ఆరోపణ

వివరాలు 2లో..



## నీట్ పరీక్ష ఫలితాలకు బ్రేక్.. స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

- నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలకు బ్రేక్
- మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే ఉత్తర్వులు
- మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ కూడా తాత్కాలిక నిలుపుదల
- పరీక్షా కేంద్రంలో కరెంట్ కోతపై విద్యార్థుల పిటిషన్
- జూన్ 2కు విచారణ వాయిదా వేసిన మద్రాస్ హైకోర్టు



**పెన్ పవర్ డెస్క్:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..

### దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త

## సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

- తెనాలిలో వివిధ కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్న వైనం
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు.

వివరాలు 2లో..

## వైసీపీని నాశనం చేయడమే చంద్రబాబు లక్ష్యం


- లేని మద్యం స్కామ్ లో జగన్ ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్న భూమన
- ప్రతీకార రాజకీయాలు చేస్తున్నారని విమర్శ
- చంద్రబాబు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీని నాశనం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తోందని, చంద్రబాబు అప్రజాస్వామిక

వివరాలు 2లో..



## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్.. రూ. 770 కోట్ల మేర దెబ్బ



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టర్కీకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు 'బాయ్‌కాట్ టర్కీ' నిరసన చేపట్టారు. ఈ ప్రభావం టర్కీ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్రంగా పడనుంది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొంతకా లంగా విదేశాల్లో వివాహాలు

వివరాలు 2లో..

- పాకిస్థాన్‌కు టర్కీ మద్దతుతో భారతీయుల ఆగ్రహం
- టర్కీలో భారతీయ వివాహ వేడుకలు తగ్గుముఖం
- సుమారు 90 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్న టర్కీ
- 'బాయ్‌కాట్ టర్కీ' నినాదంతో వెనక్కి తగ్గుతున్న పర్యాటకులు
- వ్యాపార, వాణిజ్య సంబంధాలపైనా ప్రభావం

## చంద్రబాబు నిజాయతీగా ఇళ్లు నిర్మించుకున్నారు... మీలా బెదిరించి వసూలు చేసిన డబ్బుతో కాదు

- చంద్రబాబుపై వైసీపీ విమర్శలు
- తెలియకుండా ఇంకెన్ని ఆస్తులు కూడబెట్టారోనంటూ ట్వీట్
- 11 సీట్లు ఇచ్చినా మీ వక్రబుద్ధి మారలేదన్న మంత్రి సుభాష్

**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబంపై వైసీపీ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా చేసిన ఆరోపణలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# జెండా వదిలేశారా?

వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది.

**మౌనంగానే ఉంటూ..**

అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు.

**నేతల డైలమా....**

దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు. ఒకరకంగా వీరిని కమ్మ సామాజికవర్గం ప్రజలు వెలివేసినట్లే కనపడుతుంది. వారు నియోజకవర్గంలో తిరగడానికి కూడా ఇష్టడటం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయడంతో కొంత కమ్మ సామాజికవర్గం నేతలు డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అమరావతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం, తమ వైసీపీ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోకపోవడంతో ఆ ఎఫెక్ట్ సొంత సామాజికవర్గం నుంచి పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. అందుకే దూరంగా ఉండాలని, నాలుగేళ్లకు ముందే బయటకు వచ్చినా ప్రయోజనం లేదని భావించిన నేతలు తర్వాత చూద్దాంలే అన్న ధోరణిలో ఉన్నట్లనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేసినా వైసీపీ నుంచి గెలవడం కష్టమేనని భావించి కొందరు రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పనున్నారు.

# టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్.. రూ. 770 కోట్ల మేర దెబ్బ

- మొదటి పేజీ తరువాయి

చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు టర్కీ ఒక ప్రధాన ఆకర్షణగా మారింది. అక్కడి ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు టర్కీలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెన్‌స్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ "భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం టర్కీకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోంది" అని తెలిపారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 25 కోట్లు) వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 68 కోట్లు) వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ టర్కీ పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది టర్కీలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల టర్కీ సుమారు 90 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 770 కోట్లు) ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. టర్కీతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు టర్కీ నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా టర్కీ కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

# చంద్రబాబు నిజాయతీగా ఇళ్లు నిర్మించుకున్నారు... మీలా బెదిరించి వసూలు చేసిన డబ్బుతో కాదు

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు కుటుంబ సభ్యులు నిజాయతీ గా వ్యాపారం చేసి, సక్రమంగా పన్నులు చెల్లించి సంపాదించిన సొమ్ముతోనే ఇళ్లు నిర్మించుకున్నారని స్పష్టం చేశారు. మీలాగా, వ్యాపారం చేసుకునే వాళ్ళని బెదిరించి వసూలు చేసిన డబ్బులతో కాదు అని వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రజలు మీ దరిద్రం పోతుంది అని 11 సీట్లు ఇచ్చారు... కానీ మీ వక్ర బుద్ధి మాత్రం మారలేదు" అంటూ ఆయన ఎద్దేవా చేశారు. అంతకుముందు వైసీపీ చంద్రబాబుపై విమర్శలు చేసింది. చంద్రబాబు రెండు ఎకరాల ఆస్తితో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఒక మహల్, హైటెక్ సిటీ, కొండాపూర్ ప్రాంతాల్లో ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారని

ఆరోపించింది. కుప్పంలో మరో భారీ మహల్ నిర్మాణం మొదలుపెట్టారని, ఇప్పుడు తాజాగా అమరావతి నడిబొడ్డున 5.16 ఎకరాల విస్తీర్ణంలో మరో భారీ రాజమహల్ నిర్మిస్తున్నది మీరు కాదా?" అని వైసీపీ ప్రశ్నించింది. ఆయన రాజమహల్ లాంటి భవనాల్లో నివసిస్తూ, ప్రజల ముందు మాత్రం తాను నిరుపేదనని, పూరి గుడిసెలో ఉంటున్న వ్యక్తిలా మాట్లాడతారని వైసీపీ ఎద్దేవా చేసింది.

# అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- మొదటి పేజీ తరువాయి

55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారని, రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్... మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**రాయలసీమలో ఫ్యాక్షన్‌కు తావులేదు, పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట**

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకిలించామని గుర్తుచేసిన చంద్రబాబు, భవిష్యత్తులో కూడా సీమ గడ్డపై ఫ్యాక్షన్ అనే మాటే వినిపించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని హరిత ఇంధన కేంద్రంగా (గ్రీన్ ఎనర్జీ హబ్) తీర్చిదిద్దుతామని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి సీమను కేంద్రంగా మారుస్తామని తెలిపారు.
ఓర్వకల్లు, కొప్పర్తిలో రూ.5 వేల కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు కానుందని వెల్లడించారు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమకు గేమ్ ఛేంజర్ అవుతుందని, లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తీసుకువస్తామని అన్నారు. సీమలోని నాలుగు జిల్లాల్లో విమానాశ్రయాలు, జాతీయ రహదారుల అనుసంధానం తమ ప్రభుత్వ చొరవతోనే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు.

**స్వచ్ఛాంధ్ర - పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తామని, మన ఇల్లు, పరిసరాలతో పాటు పల్లెలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. వ్యర్థాల పునర్వినియోగం (రీసైక్లింగ్) ప్రాముఖ్యతను వివరించారు.
చెత్త నుంచి
విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ఏర్పాటు చేస్తామన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా గ్రామాల్లో ప్రజా చైతన్యం తీసుకురావాలని, చెత్త సేకరణ, కంపోస్ట్ తయారీ బాధ్యతలను వారికి అప్పగిస్తామని చెప్పారు. 'పల్లె పుష్కరిణి' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులను శుభ్రపరిచి, వాటి చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తామన్నారు. 2026 మార్చి నాటికి రాష్ట్రాన్ని వంద శాతం ఓడీఎఫ్ ప్లస్‌గా మార్చడమే లక్ష్యమన్నారు.

# మీకు అనవసరం.. దూరంగా ఉండండి

- మొదటి పేజీ తరువాయి

ఉక్రెయిన్‌లో 30 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని, శాంతి చర్చలకు నిరాకరిస్తే అధ్యక్షుడు పుతిన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ చేసిన హెచ్చరికలపై రష్యా తీవ్రంగా స్పందించింది. స్టార్మర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రష్యా, యుద్ధాన్ని మరింత ఉద్ధృతం చేసేలా యూకే వ్యవహరిస్తోందని ఆరోపించింది. పుతిన్ ను మీరు బెదిరించలేరు... ఇది మీకు సంబంధం లేని విషయం... దూరంగా ఉండండి అని స్పష్టం చేసింది. ఈ మేరకు లండన్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. స్టార్మర్ చేసిన బెదిరింపులను 'బాధ్యతారహితమైనవి'గా రష్యా అభివర్ణించింది. అసలు శాంతి చర్చల ప్రక్రియలో బ్రిటన్ ప్రత్యక్ష భాగస్వామి కాదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా, గతంలో జరిగిన శాంతి చర్చలను అడ్డుకోవడం ద్వారా లండన్ నిరంతరంగా సంఘర్షణను రెచ్చగొడుతూనే ఉందని మాస్కో ఆరోపించింది. బ్రిటన్ అనుసరిస్తున్న రెచ్చగొట్టే ధోరణులు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని, దౌత్యపరమైన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని రష్యా తన ప్రకటనలో పేర్కొంది. ఇటువంటి వ్యాఖ్యలు ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను మరింత జటిలం చేస్తాయని, శాంతి స్థాపనకు ఏమాత్రం దోహదపడవని స్పష్టం చేసింది. తమపై వస్తున్న ఆరోపణల ద్వారా బ్రిటన్ తన తప్పును తానే అంగీకరిస్తున్నట్లుగా ఉందని రష్యా వ్యాఖ్యానించింది.

# వైసీపీని నాశనం చేయడమే చంద్రబాబు లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి

పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించారన్న కక్షతోనే నిజాయతీపరులైన కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిలపై తప్పుడు కేసులు బనాయించి అరెస్ట్ చేశారని భూమన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలమైన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వం ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. ఎక్కడా జరగని మద్యం కుంభకోణాన్ని సృష్టించి, అందులో జగన్‌ను ఇరికించి అరెస్ట్ చేయాలనే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇలాంటి తప్పుడు కేసులతో పాలన సాగించాలని చూస్తే ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజాయతీపరులైన అధికారులను జైళ్లకు పంపడం ద్వారా చంద్రబాబు సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ ప్రతీకార చర్యలతో అధికారుల్లో ఆందోళన నెలకొందని ఆయన తెలిపారు.

# దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

- మొదటి పేజీ తరువాయి

స్వర్ణాంధ్ర –స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు.. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారుప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుధ్య పై అవగాహన పెంచుకోవాలని... మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. ది
అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.
పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న అనిత

పెన్ పవర్ డెస్క్:ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవ త్వాన్ని చాటుకున్నారు. విశాఖలో ఎయిర్ పోర్టుకు వెళుతుండగా... తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడి అచేతనంగా పడిపోయిన ఒక యువకుడిని గమనించారు. వెంటనే తన కాన్వాయ్ ని ఆపించి, సహాయక చర్యలు చేపట్టారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని పోలీసులను ఆదేశించారు. ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ ఓ వృద్ధురాలికి ధైర్యం చెప్పారు.

# కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగిం చేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుం ది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిషికాంత్ దుబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలకు బ్రేక్.. స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

- మొదటి పేజీ తరువాయి

దీంతో త్వరలో విడుదల కావాల్సిన ఫలితాల ప్రక్రియ నిలిచిపోయింది.వివరాల్లోకి వెళితే, మే 4వ తేదీన జరిగిన నీట్ యూజీ 2025 పరీక్ష సందర్భంగా ఒక పరీక్షా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఈ వివాదానికి కారణమైంది. సరైన వెలుతురు లేకుండానే పరీక్ష రాయాల్సి వచ్చిందని, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ 13 మంది విద్యార్థులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పరీక్ష నిర్వహణ ప్రక్రియ, దాని నిజాయతీ, సమగ్రతపై వారు పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది.ఇదిలా ఉండగా, మధ్యప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఇండోర్ బెంచ్ కూడా నీట్ ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. దీంతో దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఫలితాలపై ఆందోళన నెలకొంది.

# నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

జేమ్స్ కోమీ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో '86 47' అనే కోడ్‌ను పోస్ట్ చేసి, ఆ తర్వాత దానిని తొలగించారు. ఈ కోడ్‌కు "అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం" అనే అర్థం వస్తుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందిస్తూ, "ఆ కోడ్ అర్థం జేమ్స్ కోమీకి కచ్చితంగా తెలుసు. నన్ను హత్య చేయాలనేది అతని ఉద్దేశమని స్పష్టమవుతోంది. కోమీ సమర్థుడు కాకపోవచ్చు, కానీ ఆ కోడ్ అర్థం చేసుకునేంత తెలివి అతనికి ఉంది. దేశాధ్యక్షుడిని చంపాలని కోమీ పిలుపునిచ్చాడు" అని విమర్శించారు.అయితే, ఈ ఆరోపణలపై జేమ్స్ కోమీ స్పందించారు. తాను బీచ్‌లో షెల్స్ చిత్రాన్ని పోస్ట్ చేశానని, అధికారులు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఆ నంబర్లను హత్యలకు ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని, అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు రావడంతోనే పోస్ట్‌ను డిలీట్ చేసినట్లు కోమీ వివరణ ఇచ్చారు. కోమీ పోస్ట్‌పై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కోమీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా వర్గాలు పేర్కొన్నాయి.కాగా, గతంలోనూ డొనాల్డ్ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో పెన్సిల్వేనియాలో దుండగుడి కాల్పుల్లో ట్రంప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లోరిడాలో గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి తుపాకీతో ఫెన్సింగ్ వద్దకు రావడం, మరో సమావేశం సమీపంలో ఏకే-47తో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్‌కు భద్రతను భారీగా పెంచారు. తాజా పరిణామాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# పరిశుభ్రతను పాటిస్తూ మొక్కలు పెంపకం చేపట్టాలి.

**ఆలమూరు, పెన్ పవర్,మే17:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర విజయవంతనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీడీవో ఏ రాజు సూచించారు. శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హీట్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మొక్కలు పెంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడవద్దని షాప్ యజమానులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, డంపింగ్ యార్డ్ వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం,ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు,



రామానుజుల శేషగిరిరావు,చల్లా బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, అనసూరి గోవిందరాజు, ఎస్ కె షరీఫ్, పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగవరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ర్యాలీ మానవహారం




**గంగవరం, పెన్ పవర్, మే17:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర విజయవంతనికి ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు .శనివారం మండల కేంద్రమైన గంగవరంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హీట్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మొక్కలు పెంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడవద్దని షాప్ యజమానులకు అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను, ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన పశువుల త్రాగునీటి తొట్టెలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కే చిన్నారావు, మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్, డిప్యూటీ ఎంపీడీవో నర్సింగరావు, ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్, వెలుగు ఏపిఎం షణ్ముఖేశ్వరరావ్, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేస్తాం

- కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి వాసంశెట్టి సుభాష్




**కాకినాడ. పెన్ పవర్ మే 17 :** రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, భద్రత ప్రభుత్వ లక్ష్యమని, కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన పరిశ్రమల్లో భద్రతపై అవగాహన కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 86 లక్షల మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కష్టజీవులుగా, నిరంతరం శ్రమిస్తున్న శ్రామిక లోకాన్ని గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసి, అణచివేతకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల జీవనస్థితిగతులు మెరుగుపడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 12 కార్మిక పథకాలను అమలు చేస్తామన్నారు. కార్మికుల సంక్షేమం ఆరోగ్య భద్రత కోసం ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలు పునరావృత్తం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. వసుధ మిత్రా కమిటీ నివేదిక ప్రకారం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కాకినాడ జిల్లాను ప్రమాదరహిత పరిశ్రమలుగా తీర్చిదిద్దడంలో ఆయా పరిశ్రమలు తీసుకుంటున్న ముందస్తు చర్యలను మంత్రి సుభాష్ అభినందించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాట్లాడుతూ అవసరమైతే పని గంటలలో మార్పు చేసుకుని, డీహైడ్రేషన్ కాకుండా మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ తో పాటు, ఎత్తైన ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆ కంపెనీ అమలు చేస్తున్న చర్యలను ప్రస్తుతించారు. అనంతరం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. అనంతరం కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఐ ఎఫ్ రాధాకృష్ణ, డి సి ఎల్ పి శ్రీనివాస్, ఏ సి ఎల్ బుల్లి రాణి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, పలు పరిశ్రమల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం వేతన్దారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ.

**కె గంగవరం పెన్ పవర్ మే 17:**ప్రతీ నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కే గంగవరం మండలం కోట గ్రామంలో సర్పంచ్ మలిడి సుశీల,మల్లిడి వెంకటరావు, మాజీ ఎంపిటిసి ములకల రామచంద్రరావు,ఇంజరపు రాజేష్, పంచాయతీ సెక్రెటరీ శాకా రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం వేతన దారులకు ఓరస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఫీల్డ్ లెవెల్ లో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరిగింది,చలివేంద్రం ఏర్పాటు చేసినారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు



**కాజులూరు, పెన్ పవర్,మే17:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో శనివారం పేకాట స్థావరం పై పోలీసులు చేశారు. ఈదాడుల లో 8మంది పేకాట రాయుళ్లు గొల్లపాలెం పోలీసులకు పట్టుబడ్డారు. వారివద్ద నుంచి గొల్ల పాలెం పోలీసులు రూ. 7,400 లు నగుదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ కుమార్ మీడియాకు తెలిపారు.

# ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించిన యువ నాయకులు పితాని వెంకట్

**పెనుమంట్ర,పెన్ పవర్, మే-17:** మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఉచితంగా టైలరింగ్ పై శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట అన్నారు. శుక్రవారం పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు లోని కార్యాలయం పక్కన ఉన్న భవనంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమంట్ర క్లస్టర్ పరిధిలో ఏడు గ్రామాల్లో మహిళలకు రెండు షిఫ్టులుగా 140 మందికి ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా మహిళలు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసి 100 రోజుల శిక్షణ అనంతరం స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్ తో పాటు ఉచితంగా కుట్టు మిషను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర గ్రామ టిడిపి అధ్యక్షులు గంటా వాసు, పెనుమంట్ర క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ, ఆచంట టిడిపి మండల అధ్యక్షులు కేత మీరయ్య, మాజీ ఎంసీ చైర్మన్ నల్లిమిల్లి గవర్నర్ వెంకట నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# పెనుమంట్రలో "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్"



**పెనుమంట్ర,పెన్ పవర్, మే-17:**మండల కేంద్రం పెనుమంట్ర, గురువు గ్రామ పంచాయతీలో "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకరరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని గ్రామాలలో అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడగాలులపై జాగ్రత్తలు పాటించండి.







- చలివేంద్రాలు ప్రారంభించిన ఎంపీడీవో ఏ రాజు..

**ఆలమూరు, పెన్ పవర్,మే17:**ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వేడి గాలుల ప్రభావం నుంచి జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ఏ రాజు పేర్కొన్నారు. ఆయన శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక టిడిపి నాయకులతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచేందుకు వేసవి కాలం చలివేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ తో పాటు, వినాయకుని గుడి సమీపంలో ఏర్పాటు చేసిన మరో రెండు చలివేంద్రాలు ప్రారంభించారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద మరో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేడి గాలుల తీవ్రతను సిబ్బందికి వివరించి, తీసుకోవలసిన జాగ్రత్తతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం,ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు,చల్లా బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, అనసూరి గోవిందరాజు,పలు శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల





**సీతానగరం, పెన్ పవర్, మే17:**మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యేబత్తుల బలరామకృష్ణ తెలిపారు, స్థానిక సీతానగరం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. మూడు నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని, ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఎంతగానో దోహద పడతాయనిమహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. మరియు నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి కుట్టు మిషన్ ట్రైనింగ్ నేర్చుకునే మహిళలకు 1500 రూపాయలు నజరానా అందజేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం భారతి, ఎంపీపీ గుర్రాల జోష్న, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరాలు పై ప్రజల హర్షం



**పెనుమంట్ర, పెన్ పవర్,మే-17:** మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు ఎంతో వి విజయవంతంగా సాగుతున్నాయి. వివిధ గ్రామాలలో శిబిరాల ద్వారా వందలాది మంది గ్రామ ప్రజలు తమ ఆరోగ్యాన్ని పరీక్షించించుకొని అవసరమైన సూచనలు ఆరోగ్య రక్షణ కోసం సలహాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ ఆసుపత్రి ద్వారా జనరల్ వైద్య పరీక్షలు
షుగర్, బిపి వంటి మూలిక పరీక్షలు
వైద్యులచే ప్రత్యేక ఆరోగ్య సలహాలు ఇస్తూ అందరి ఆదరణ పొందుతుంది.ఈ ఆసుపత్రి అందిస్తున్న సేవలు గురించి పెద్దలు, యువకులు మరియు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో ఇంకా పాలకొల్లు మండల పరిధి గ్రామాలలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అంతేకాకుండా పాలకొల్లులో మరెక్కడా లేనివిధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అతి తొందరలో ప్రజలకు చేరువ చేస్తూ లేటెస్ట్ టెక్నాలజీతో , క్యాత్ ల్యాబ్, ఎమర్జెన్సీ సేవలుతో పాటు మరెన్నో సేవలు ప్రజలందరికీ అందించడమే మా లక్ష్యం అని తెలిపింది.

## బడి బయట ప్రత్యేక అవసరాలు పిల్లలు గుర్తింపు



**పెనుమంట్ర,పెన్ పవర్,మే-17:**బడి బయట ప్రత్యేక దివ్యాంగులు ఎవరూ ఉండకూడదని, ఒకవేళ ఎవరైనా ఉంటే వారిని దగ్గరగా ఉన్న పాఠశాలలో చేర్పించాలని ఆచంట మండల విద్యాశాఖ అధికారులు ఏ. ఉషారాణి, పి.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం ఆచంట మండలంలో వివిధ గ్రామాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల గుర్తింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఈ గుర్తింపు కార్యక్రమం మే-15 నుండి జూన్-09 వరకు ఉంటుందని తెలిపారు. ఆచంట మండలంలో బడిబయట స్కూల్ వయస్సు గల "ప్రత్యేక దివ్యాంగులు" ఎవ్వరూ ఉండ కూడదని, ఎవరైనా ఉంటే వారిని దగ్గరగా ఉన్న పాఠశాలలో ఎన్రోల్ చెయ్యాలని, దివ్యాంగులకు "భవిత కేంద్రాలు" ద్వారా "సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ "ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన ఉచిత ఉపకరణాలు, అలవెన్సులు, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపి వ్యాయమం, ప్రత్యేక విద్య, ఇంటి దగ్గర విద్య, ఉచితంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్, వృతి విద్యా శిక్షణలు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఐ ఇ ఆర్ పి లు ఎస్ ఎంపి గణేష్ , ఎం ఆర్ సి స్టాఫ్, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి సొసైటీ కార్యదర్శి నీ సస్పెండ్ చేయాలి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,మే 17 :**జీలుగుమిల్లి సొసైటీ కార్యదర్శి నీ సస్పెండ్ చేసి ఆయన అక్రమాస్తులపై విచారణ జరపాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. సొసైటీలో బకాయిలు పడ్డ రైతులను వేధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. శనివారం జీలుగుమిల్లిలో ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ కి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. రైతులకు సొసైటీ ద్వారా వన్ టైం సెటిల్మెంట్ విధానం అమలు అయ్యేలా చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరారు. బకాయిలు పడ్డ రైతులు చనిపోతే వారు తీసుకున్న రుణాలు మాఫీ చేసే విధంగా చూడాలని రైతులు కోరారు. జీలుగుమిల్లి సొసైటీ కార్యదర్శి బకాయిలు పడ్డ రైతులను మనోవేదనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉంటూ ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తున్నారు. సొసైటీ కార్యదర్శి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, సహకార శాఖ మంత్రి కే అచ్చం నాయుడు కి ఆయనపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు అందజేయనున్నట్లు వారి పేర్కొన్నారు. సొసైటీ కార్యదర్శి పై చర్యలు తీసుకోకపోతే కొంతమంది రైతులు ఆత్మహత్యాచారణమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ కార్యదర్శి పై విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. సొసైటీలో 169 మంది బకాయిలు పడ్డ రైతులు ఉండగా కక్షపూరితంగా నోటీసులు ఇవ్వకుండా బహిరంగ గ్రామాలలో మైకుల లో చనిపోయిన వ్యక్తుల పేర్లను ప్రకటించటం కక్షపూరితమైన అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎంద్ర రాజేంద్ర, పైదా వెంకటేశ్వరరావు, రాయి సుబ్బారావు, ఉలవలముత్యం, పేరా బత్తుల లక్ష్మీనారాయణ, దాసరి రామారావు, గన్నిన సూర్యచంద్రరావు, కొప్పుల సుబ్బారావు, కొప్పుల శ్రీనివాసరావు, జల్లా వీరస్వామి, వెలగల అజయ్, దాసరి శేషు తో పాటు 30 మంది బాధిత రైతులు పాల్గొన్నారు.

## సోమరాజు చెరువు గ్రామ టిడిపి అధ్యక్షుడుగా పెచ్చెట్టి ఎన్నిక



**పెనుమంట్ర,పెన్ పవర్, మే-17:** మండలంలో సోమరాజు చెరువు గ్రామ టిడిపి అధ్యక్షుడిగా పెచ్చెట్టి భాస్కరరావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక టి డి పి మండల అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి లోకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నూతన గ్రామ కమిటీలో నూతనంగా ఎన్నుకున్న టిడిపి గ్రామ అధ్యక్షులు పెచ్చెట్టి భాస్కరరావు, ఉప అధ్యక్షులు కడలి శ్రీనివాసరావు, గ్రామ టి డి పి ప్రధాన కార్యదర్శి దంపనబోయిన వెంకటేశ్వరరావు, గ్రామ కార్యనిర్వహణ కార్యదర్శి కడలి స్వాతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో దంపనబోయిన సుదర్శన్ రావు, దంపనబోయిన సత్తిపండు, కడలి మహేశ్వరరావు, పెచ్చెట్టి దుర్గాభవాని, గ్రామ కోశాధికారి కడలి ఏడుకొండలు, నున్నబోయిన బుజ్జిబాబు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

## జనసేన నుండి సొంతగూటికి చేరుకున్న వై.సి.పీ కార్యకర్తలు



ప్రలోభాలు పెట్టి జనసేనలో జాయిన్ చేయించిన జనసేన నాయకులు.

**కొత్తపేట, పెన్ పవర్ మే17:**డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెర్లపాలెం చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు తిరిగి సొంత గూటికి చేరుకున్నారు.ఇటీవల జనసేన పార్టీ సభ్యత్వం మీటింగ్ అని చెప్పి తీసుకెళ్ళి ప్రలోభాలుపెట్టి కండువాలు వేసి జనసేనలోకి జాయిన్ చేసుకున్నారు,తిరిగి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం గోపాలపురం ఆయన ఇంటి వద్ద పార్టీలో చేరారు,వారు చిర్ల జగ్గిరెడ్డితో మాట్లాడుతూ తిరిగి సొంత గూటికి చేరుకున్నాట్లుందని,మేము ఎప్పుడూ మీతోనే మీ వెంటే ఉంటామన్నారు .ఈ కార్యక్రమంలో వీర్రాజు,నాని,సునీల్,చంటి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లాప్ త్రాలకు సన్మాన కార్యక్రమం




**ఏలూరు మే 17 పెన్ పవర్ :** ఏలూరు జిల్లా భీమడోలు మండలం కోడూరుపాడు గ్రామపంచాయతీ లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు మండలంలో ప్రతి మూడో శనివారం నిర్వహించె స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధి హామీ శ్రమజీవులు కు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు పశు పక్ష్యాదులుకు చలివేంద్రాలు ఏర్పాటు, మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా ఇంటి నుండి చెత్త సేకరణ లో అవగాహన, పారిశు ద్ధ్య సేకరణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లాత్ మిత్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పద్మావతి దేవి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రాప్ మిత్రాలను సర్పంచ్ మానుకొండ నాగేశ్వర్రావు, ఎంపిటిసి సభ్యులు పోలనాటి శ్రీనివాసరావు కార్యదర్శి వెంకట్రావు, వీరా బత్తుల ప్రసాదు, సోమల రాంబాబును డిప్యూటీ ఎంపిడిఓ సుందరీ,కోడూరుపాడు గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పులిరామన్నగూడెం వాసులకు కొత్త బస్సు సదుపాయం

- మంత్రి నాదేండ్ల, ఎమ్మెల్యే చిర్రి ఆదేశాలతో రవాణా సౌకర్యం ఏర్పాటు






**బుట్టాయిగూడెం, పెన్ పవర్ మే 17:**ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని పులిరామన్నగూడెం గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ బుట్టాయిగూడెం మండలాన్ని సందర్శించిన సమయంలో, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో గ్రామస్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రవాణా సౌకర్యాలపై గిరిజనులు ప్రాధాన్యతతో విజ్ఞప్తి చేశారు.
ఈ నేపథ్యంలో మంత్రి నాదేండ్ల వెంటనే ఆర్టీసీ ఉన్నతాధికారులతో సంప్రదించి, బస్సు సేవలు అందించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం ఉదయం నుంచి జంగారెడ్డిగూడెం – కన్నాపురం – పులిరామన్నగూడెం మార్గంలో బస్సు సేవలు ప్రారంభమయ్యాయి.
ఈ అవకాశాన్ని స్వాగతించిన గ్రామస్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో గిరిజనుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛ గూడెంకు నడుంబిగించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 17:**స్వచ్ఛ నియోజకవర్గానికి ప్రజలు నడుంబిగించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం
తాడేపల్లిగూడెం మునిసిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
తొలుత తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాబ్జి కి రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల చైర్మన్ గా నియమించిన సందర్భంగా దుస్సాలువాను కప్పి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ టైలరింగ్ అసోసియేషన్ చైర్మన్ గా పదవి అందుకున్న ఆకాశపు స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. బలుసులమ్మ దేవస్థానం వద్ద మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ దగ్గర బొలిశెట్టి శ్రీనివాస్ సేవా సమితి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య కార్మికుల మీద ఆధారపడి ఉందని తెలిపారు. కార్మికులు ఆరోగ్యంగా ఉన్ననాడే నియోజకవర్గం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గడిచిన ప్రభుత్వ వైఫల్యాల వల్ల నియోజకవర్గంలో లక్ష టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం చెత్తను తరలించడానికి కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం రవాణా చార్జీల ద్వారా వ్యర్థమవుతుందని తెలిపారు. ప్రభుత్వ భూమిని సేకరించి అందులో 10 ఎకరాలను కంపోస్ట్ యార్డ్, 4 ఎకరాలను విద్యుత్ ప్లాంట్ ల నిర్మాణానికి 2014 నుండి 19 వరకు కౌన్సిల్ తీర్మానం చేసి అమలు జరపడానికి సిద్ధంగా ఉండగా గత ప్రభుత్వం ఈ పనులను తుంగలో తొక్కిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెత్తను కంపోస్ట్ మలచి ఎరువుల రూపంలో వినియోగించేందుకు అడుగులు వేస్తున్నామని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందన్నారు. కాలువల మరమ్మత్తు చేయించి నీళ్లను శు ద్ధంగా ఉంచేందుకు, ఎస్ ఎస్ ట్యాంకులను నిర్మించేందుకు, మూడు పూటలా మంచి నీటిని అందించేందుకై ప్రభుత్వంతో మంతనాలు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదురుగాలులు, భారీ వర్షం భారీ వృక్షాలు కూలి వాహనాల రాకపోకలకు అంతరాయం



**సీతానగరం, పెన్ పవర్, మే17:**సీతానగరం మండలంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. ఈ గాలులకు పురుషోత్తపట్నం నుండి వెళ్లే ,రోడ్డుమార్గంలో భారీవృక్షాలునేలకూలాయి. దీంతో ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆర్టిసి బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక భారీ వృక్షం కూలింది. అయితే ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# అధిక రక్తపోటు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- డిఎంహెచ్వో నరసింహ నాయక్




**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రేటరీ ఫర్ హెచ్ఐవి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్, అధిక రక్తపోటు పై వీధి నాటకం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎంహెచ్వో నరసింహ నాయక్ మాట్లాడుతూ అధిక రక్తపోటు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వైద్యుని సూచనల మేరకు మందులు వాడుతుంటే జీవితకాలం వాటిని వేసుకోవాలని అన్నారు .రక్తపోటు నియంత్రణలో ఉందని మందులు వాడటం మానరాదన్నారు. దీనిని అశ్రద్ధ చేస్తే బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటు వంటివి వచ్చే అవకాశం ఉందని అన్నారు. అనంతరం కళాకారులు ఎయిడ్స్, సుఖ వ్యాధులు, కండోమ్ ఉపయోగం వంటి వాటిపై నాటకం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ .రమేష్, ఎంవి రత్న రాజ్, రాజా, మోహన్, సుబ్బారావు, వైద్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి జీవితంలో భాగం కావాలి

జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు



**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు మాట్లాడుతూ, ఉష్ణ తాపం నుంచి ఉపశమనం కల్గించే లక్ష్యంతో ఈ నెల స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ రోజు నుంచీ నెల రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో వేడి నుంచి రక్షణ పొందే మార్గాలు, వడదెబ్బపై అవగాహన, నివారణా చర్యలను సూచించడం, చలివేంద్రాల ఏర్పాటు, మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పశుపక్షాదులకు సైతం త్రాగునీరు అందించే ఏర్పాటు చేయాలని కోరారు. చెట్లు వాతావరణ తాపాన్ని తగ్గిస్తాయని, కాబట్టి ప్రతీఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యకరంగా ఉంటారని
డి ఆర్ ఓ సూచించారు. కలెక్టరేట్లో ఉన్న మొక్కలకు అందరూ నీరు పోయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిఆర్ఓ ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించారు.స్వచ్ఛాంధ్ర దివస్ సందర్భంగా క్లాప్ మిత్రలు , ఏఎన్ఎం , ఆశా వర్కర్లు లను సన్మానించారు.కార్యక్రమంలో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన రావు, వివిధ సెక్షన్ల సూపర్డెంట్లు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో స్వచ్ఛ సర్వేక్షన్ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం పై అవగాహన సదస్సు

**గాజువాక పెన్ పవర్,మే17:**స్వచ్ఛ సర్వేక్షన్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం 87 వార్డ్ పరిధి శ్రీ గణేష్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం పాల్గొని ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎండ తీవ్రత పెరిగింది అని ప్రజలు అవసరమైతేనే బయటికి రావాలని, ఎక్కువగా మంచినీటి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, బొడ్డా సన్యాసి, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు , గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, సానిటరీ సిబ్బంది,ఆర్పీలు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మా పార్టీని భూస్థాపితం చేసే సత్తా ఎవరికీ లేదు

- వైఎస్ఆర్సిపి మండలం నాయకులు మోరి రవి



**చింతపల్లి పెన్ పవర్ మే 17:**-మా పార్టీని భూస్థాపితం చేసే సత్తా ఎవరికి లేదు. ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంది పార్టీ కార్యకర్తల గుండెల్లో పూర్తిస్థాయిలో జగన్మోహన్ రెడ్డి గుండెల్లో పెట్టుకున్నారు. చింతపల్లి మండల నాయకులు మోరి రవి అన్నారు రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు శ్రమిస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పిదాలను ప్రజలకు తెలియపరుస్తూ నిజాలు తెలియపరుస్తూ. వారు ఇచ్చిన హామీలన్నీ నీటిలో బుడగమంటివని ప్రజలకు పూర్తిగా అర్థమైంది. అదే గ్రామ గ్రామ లొ ప్రజలు పూర్తి గా వైస్సార్సీపీ పార్టీ మీదనమ్మకంతొ ఉన్నారు మా నాయకుడుని ముఖ్యమంత్రిగా ఉండాలనిజనాలుకోరుకుంటున్నారు, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను పచ్చి దగా చేసిందని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఈరోజు వరకు నెరవేర్చలేదు, దీనికి ప్రభుత్వము పెట్టుబడి అవసరంలేదు,ఈనియోజకవర్గంలో వ్యక్తి ని చూసి ఓటు వెయ్యరు. కేవలం జగన్ మీద నమ్మకంతో ఓటు వేస్తారు. కచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉండే నాయకులని గ్రామవార్డు నెంబర్ నుండి సర్పంచ్, ఎంపీటీసీలు అభ్యర్థి లను ఎన్నుకుంటాం ఇది అందరి మనసులో ఉంది. ఇప్పటికి మించిపోయిందిలేదు ఇచ్చినహామీలనునిలబెట్టకోండి కూటమి ప్రభుత్వం.

# పరిశుభ్రత తోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

- జిజి హెచ్ స్వచ్ఛ దివస్ లో సిటీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ ప్రభుత్వ సర్వజనసామాన్య ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం.పీ.ఆర్ విఠల్ అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత అత్యవసరమని. ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రత పాటించడం తప్పనిసరిగా ఆచరించాలని హితవు పలికారు. జిజిహెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యాన్ని తీసుకువస్తాయని. పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణ,సమాజ హితానికి ఇది కీలకమైన అంశమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సమన్వయంతో మాత్రమే నిజమైన పరిశుభ్ర భారత లక్ష్యం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే ప్రయత్నం జరుగుతోందని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటటం ద్వారా పచ్చదనం పెంపొందించడమే కాక, శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే ఆసుపత్రి యంత్రాంగ లక్ష్యమని డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం స్వచ్ఛ దివస్ లక్ష్యాన్ని వివరిస్తూ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ సి. ఎస్. ఆర్. ఎమ్. వో డాక్టర్ వి. వర ప్రసాద్, ఏ. ఆర్. ఎమ్. వో డాక్టర్ లావణ్య,
అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ యమున,
రేడియాలజీ హెచ్ వోడి డాక్టర్ అనురాధ, నర్సింగ్ గ్రేడ్ 1 సూపరింటేండెంట్ ఎన్. సంధ్యా రాణి, గ్రేడ్ 2 విజయ శ్రీ, హెల్త్ ఇన్స్పెక్టర్ సువర్ణ రాజు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లి పూడి వీరు,ఉద్యోగుల సంఘం నాయకులు పేపకాయల వెంకట కృష్ణ, పాలపర్తి మూర్తి బాబు, కట్టిమేను మోహన్, పలు విభాగాల అధిపతులు, నర్సింగ్ విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాల వాడకం పైన అవగాహన

**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**డ్రై ఫిష్ మార్కెట్ రోడ్ నందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై హెల్మెట్ వాడకం పైన అవగాహన కార్యక్రమం కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు నిర్వహించారు.మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్/ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని,రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని,సెల్ ఫోన్లో మాట్లాడుత డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని పాటించాలని ఎం.వి యాక్ట్ కొత్త చట్టం ప్రకారం తప్పు చేసిన వాహన దారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమం నందు



ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్ ఆర్.ఎస్సై,కె.సురేష్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేంజెస్ స్వచ్ఛంద సంస్థ కాకినాడ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన



**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**చేంజెస్ స్వచ్ఛంద సంస్థ కాకినాడ ఆధ్వర్యంలో వీధి నాటకము ద్వారా హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తాడేపల్లి గుంటూరు జిల్లా వారు
జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫోర్ హెచ్ఐవి / ఎయిడ్స్ క్లస్టర్ కాకినాడ వారు సంయుక్తంగా
తేదీ మే 13 నుండి 29 వరకువరకు కళా జాతర బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్ఐవి/ ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమములు నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆర్. రమేష్ (డి ఎల్ ఏ టి ఓ ) ఆదేశాలతో,కేవిఆర్. శైలజ (సిపిఎం ), చేంజెస్ కాకినాడ సంస్థ కే. పుష్పా కుమారి ఆధ్వర్యంలో 17న కాకినాడ అర్బన్, డైరీ ఫారం సెంటర్, రిక్ష స్టాండ్ ప్రాంగణంలో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు. సుఖ వ్యాధులు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి సంబంధం గూర్చి వాటి చికిత్స గూర్చికండోమ్ యొక్క ఉపయోగాలు గూర్చి ఆరోగ్య విషయాల పట్ల కళా జాతర ద్వారా అవగాహన కల్పించారు.కాకినాడ కో- కన్వినర్ 11 వ వార్డు కొండేటి గంగాధర్, మాట్లాడతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా అనేకమందకి అవగాహనా కలుగుతుంది అని,భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు అనేకం జరగాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రేక్షకులు ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ కో- కన్వినర్ 11 వ వార్డు - కోడెటి గంగాధర్, నూకరాజు, చిట్టీబాబు, కొప్పిశెట్టి బుజ్జి, విజయలక్ష్మి అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అవినాష్ రామ్, స్వర్ణ లత, హెల్త్ విజిటర్ అరుణ, ఏఆర్టి కౌన్సిలర్ అపర్ణ, పి దుర్గా భవాని, చేంజెస్ ప్రాజెక్ట్ మేనేజర్, చేంజెస్ కాకినాడ,
శ్రీలక్ష్మి వార్డు ఏఎన్ఎం చేంజెస్ కాకినాడ సంస్థ సిబ్బంది శివా, సునీత,నాగ దుర్గ,సరోజ, నారాయుడు,గౌరి,గాయత్రి, సుశీల,నటరాజ నిలయ చర్మచిత్ర కళా ప్రదర్శన కమిటీ, తోట పవన్ కుమార్, జయశ్రీ, హర్షవర్ధన్, రాణి, మల్లిబాబు, రాజు కళా జాతర బృందం వారు ప్రదర్శన చేసి ఉన్నారు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు అధికారులు కళాకారులని అభినందించినారు.

# మినీ మహానాడు ఏర్పాట్లపైప్రత్యేక సమావేశం

పాల్గొన్న జిల్లా టిడిపి సీనియర్ నాయకులు

**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**తెలుగుదేశం పార్టీ "మినీ మహానాడు - 2025 కాకినాడ జిల్లా" కు సంబంధించిన ఏర్పాట్లపై కాకినాడ జిల్లా, తిమ్మాపురంలో గల యనమల రామకృష్ణుడు నివాసములో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో మినీ మహానాడు కార్యాచరణ, నిర్వహణ విధివిధానాలపై సమగ్రంగా చర్చించబడింది. ఈవెంట్‌ను 22 మే 2025 ఉదయం 9:30 గంటల నుండి గోదావరి కళాక్షేత్రం (ఫాబిన్ కన్వెన్షన్ హాల్) వివేకానంద పార్క్ దగ్గర కాకినాడ వద్ద ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.
పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచుతూ, ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తూ ఈ మహానాడు మినీ సంస్కరణను పెద్దస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని సమావేశంలో ఉన్న నాయకులు నిర్ణయించారు.
సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు యనమల రామకృష్ణుడు, పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులుపేరబత్తుల రాజశేఖర్ శాసనమండలి సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప , పెద్దాపురం శాసనసభ్యులు
వనమాడి కొండబాబు, కాకినాడ సిటీ శాసనసభ్యులుఎస్ వి ఎస్ ఎన్ వర్మ, పిఠాపురం మాజీ శాసనసభ్యులు పిల్లి సత్యనారాయణ



మూర్తి,టీడీపీ రూరల్ కోఆర్డినేటర్ వాసిరెడ్డి ఏసుదాసు, రాష్ట్ర కార్యదర్శి
బోళ్ల కృష్ణ మోహన్,ఈ సందర్భంగా,18,19,20 తేదీలలో నియోజకవర్గాలవారీగా మినీ మహానాడు సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ నియోజకవర్గ సమావేశాల్లో ప్రాంతీయంగా ముఖ్యమైన ప్రతిపాదనలను చర్చించి,వాటిని 22వ తేదీన జరిగే జిల్లా స్థాయి మినీ మహానాడు సమావేశంలో బలపరచనున్నారు.ఇది పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంచడం,నూతన ఆలోచనలకు ఆమోదం తెచ్చే దిశగా కీలకంగా మారనుంది.

# రైజర్ ఫిన్ కాన్ ను ప్రారంభించిన సుధీర్, రాజశేఖరం





**కాకినాడ.పెన్ పవర్ మే 17 :**ఆంధ్ర రాష్ట్రంలో ప్రజల మన్ననలు పొంది కాకినాడ నగరం భానుగుడి వద్ద రైజర్ పిన్ కాన్ సంస్థ 8వ బ్రాంచ్ ను శనివారం రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ప్రారంభించారు. సంస్థ యాజమాన్యం ఆహ్వానం మేరకు రైజర్ పిన్ కాన్ సంస్థను ప్రారంభించడం జరిగిందని చైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్సీ రాజశేఖరం తెలియజేశారు. ఈ సందర్భంగా తోట సుధీర్, పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ సంస్థ ఇస్తున్న సేవలను కాకినాడ నగర ప్రజలు వినియోగించుకోవాలని, కాకినాడ నగర పట్టణ ప్రజల కొరకు హోమ్ లోన్స్,పర్సనల్ లోన్స్,బిజినెస్ లోన్స్, మోర్ట్ గేజ్ లోన్స్, కార్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ తదితర సౌకర్యాలు రైజర్ ఫిన్ కాన్ సంస్థ కల్పిస్తుందని, వైజాగ్, విజయవాడ, విజయనగరం, శ్రీకాకుళం, భీమవరం ప్రాంతాలలో ఈ సంస్థను నిర్వహిస్తున్నారని, ప్రధాన కేంద్రం హైదరాబాదులో ఉందన్నారు. ప్రజలకు ఏ లోన్ అవసరమైతే ఆ లోను కొరకు ఈ సంస్థను సంప్రదిస్తే వాళ్ళు ఉండే అర్హతలను బట్టి సంబంధిత బ్యాంకులతో కన్సల్ట్ చేసి లోను మంజూరయ్యే విధంగా ఈ సంస్థ చేస్తుందని తెలియజేశారు. ప్రజలు ఈ సంస్థను ఆదరించి సంస్థ అందించే సేవలను పొందాలన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తలాటం సత్య మాట్లాడుతూ కాకినాడలో నూతనంగా ఏర్పాటు చేసిన రైజర్ పిన్ కాన్ సంస్థ కాకినాడ ప్రజలు ఆదరించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో 8 బ్రాంచ్ లతో నడుపుతున్న రేజర్ పిన్ కాన్ సంస్థ నమ్మదగిన సంస్థని కొనియాడారు. పరిశ్రమ కవేతలు కాకినాడ నుండే తయారు కావాలని అందుకు ఇటువంటి సంస్థలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. మొదటి సంవత్సర విజయోత్సవ సంబరాలకు మరల మేమే వస్తామన్నారు. మేనేజింగ్ పార్టనర్ సుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు సంవత్సరాల నిర్వహిస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని ప్రజలకు అవసరమయ్యే ఏ లోనైనా సరే నమ్మకంతో చేయించడమే రైజర్ పిన్ కాన్ సంస్థ పనని తెలియజేశారు.కాకినాడలో ఎనిమిదవ బ్రాంచ్ ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, కాకినాడ నగర ప్రజల మనసులు కూడా గెలుచుకుంటామన్నారు.43 బ్యాంకులతో బిజినెస్ చేసుకున్నామని,ఏ కస్టమర్ కి ఏ బ్యాంకు సరిపోతుందో దానిని బట్టి లోన్ త్వరగా పూర్తీ విధంగా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ బ్రాంచ్ మేనేజర్ సారంగపాణి,శంకర్ కరిమాజి, శ్రీను, వీరబాబు, గోపి, సత్యనారాయణ, వి.రవి తదితరులు పాల్గొన్నారు.

# కుంతీ దేవి అమ్మవార్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట.పెన్ పవర్. మే 17 :**కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కుంతీ దేవి జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శనివారం వెదురుమూడిలో కుంతీదేవి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవార్ని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోణం వెంకట శ్రీనివాసు, ఇళ్ళ రాంబాబు, అనుసూరి బూరయ్య, చిట్టూరి సత్యనారాయణ, మందపల్లి వెంకట్రావు, రాజు, చుండ్రు అచ్యుతరామారావు, చుండ్రు మురళీ కృష్ణ, వల్లూరి సుబ్బారావు, ఎల్లే రాజు, తదితర్లు పాల్గొన్నారు.



# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**పెద్దాపురం, పెన్ పవర్, మే 17:** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,96,710, అన్నదాన విరాళాల ద్వారా రూ. 69,735, కేశఖండన ద్వారా రూ. 8,200 తులాభారం ద్వారా రూ. 400 లడ్డు ప్రసాదం ద్వారా రూ. 22,935 మొత్తం రూ. 2,97,980 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, అలాగే వేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేశామని, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మందేశ్వరస్వామికి ఘనంగా తైలాభిషేకములు







**కొత్తపేట, పెన్ పవర్ ,మే17:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో మందేశ్వరస్వామికి (శనీశ్వర )తైలాభిషేకములు నిర్వహించారు.

ఈసందర్భంగా ఆలయానికి తైలాభిషేకములు ద్వారా 1లక్ష31వేల130రూపాయలు

అన్న ప్రసాదం విరాళాలుగా 31వేల748 రూపాయలు మొత్తం వెరసి 1లక్షా62వేల878 రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చిందని ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటనలోతెలిపారు.

## దివిలిలో తిరంగా ర్యాలీ




**పెద్దాపురం, పెన్ పవర్, మే 17**: ప్రతీ పౌరుడు దేశ రక్షణకు సిద్ధంగా ఉండాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం మండల పరిధిలోని దివిలి సెంటర్ లో 100 అడుగుల జాతీయ జెండాతో సింధూర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలిన ప్రతీ జవానుకు భారతీయులు రుణపడి ఉన్నారన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా, ఉగ్రవాదాన్ని రూపుమాపడంలో భారత ప్రధాని మోడీ ప్రవర్తించిన తీరును నేడు ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత సైనికోద్యోగి కుంచే పాపారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ విత్తనాల వెంకటరమణ, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి మండల అధ్యక్షుడు కె. వెంకట శ్రీనివాసరావు (కోటి), తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు కందుల విశ్వేశ్వరరావు, సామర్లకోట టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడబాల కుమారస్వామి, జనసేన పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో డి. శ్రీలలిత, ఎస్ఐ వి. మౌనిక, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శృంగారవల్లభుని సన్నిధిలో తహసీల్దార్ పూజలు



పెద్దాపురం, పెన్ పవర్, మే 17 : మండల పరిధిలోని తిరుపతి గ్రామంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభస్వామిని పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల బృందం ఆమెకు ఆశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు.

## ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతపై జాగ్రత్తలు వహించాలి.



**ఆలమూరు, పెన్ పవర్, మే17:**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద స్థానిక కూటమి నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కూలీలు ఉదయం 11 గంటల లోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చేయడం మంచిదన్నారు. తలకు ఎండ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీరు, నిమ్మరసం మజ్జిగ వంటి చల్లని పానీయాలు స్వీకరించాలన్నారు. తెలుపు రంగు దుస్తులను ధరించడం వలన ఎండ నుంచి కొంత రక్షణ లభిస్తుందన్నారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తూ ఎండ నుండి ఉపాధి కూలీలకు రక్షణ కల్పించేందుకు తర్పాలిన్లతో తాత్కాలిక నీడను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్,ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు,చల్లా బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, అనసూరి గోవిందరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త ఇంటిముందు భార్య ధర్నా..



**ఆలమూరు, పెన్ పవర్,మే17:**అదనపు కట్నం తీసుకురావాలని భర్త వేధింపులకు గురి చేయడంతో భార్య తన కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటి ఎదుట ధర్నా చేపట్టింది. ఈ సంఘటన ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో చోటుచేసుకుంది. 2020లో రాయవరం మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన పడాల సుప్రియను ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన పడాల వీర వెంకట రామారెడ్డి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వివాహ సమయంలో రామారెడ్డికి 5 లక్షల నగదు, 20 సెంట్లు వ్యవసాయ భూమి,18 కాసుల బంగారాన్ని వరకట్నంగా సుప్రియ తల్లిదండ్రులు అప్పగించారు. వివాహం జరిగి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సుప్రియ గర్భవతి కాకపోవడంతో నీకు పిల్లలు పుట్టరు అనే నెపంతో ఆమె తల్లిగారి ఇంటి వద్ద రామారెడ్డి వదిలేసి వెళ్లిపోయాడు. కొన్ని రోజుల తరువాత పెద్ద మనుషుల సమక్షంలో రాజీ కుదిర్చి వారిని జొన్నాడలో ఉంచారు. మరో 6 నెలల అనంతరం అదనపు కట్నం తేవాలని సుప్రియను అత్తగారు,రామారెడ్డి వేధించడం మొదలు పెట్టాడు. సుప్రియ అత్తగారి వేధింపులు తట్టుకోలేక తల్లి గారి ఇంటికి వెళ్లిపోయి రాయవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదు.దీంతో ఆమె భర్త రామారెడ్డి తన ఇంటికి సుప్రియ రావాలని పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుని కాపురం మొదలు పెడదామన్నాడు. అది నమ్మిన సుప్రియ శనివారం మాట్లాడడానికి జొన్నాడ గ్రామానికి చేరుకోగా ఆ సమయంలో తనను భర్త చితక బాది,హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆమె వాపోతూ ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో స్థానిక పెద్దల సహకారంతో తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రియ కుటుంబ సభ్యులు భర్త ఇంటి వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. సంబంధిత అధికారులు న్యాయం చేయాలని ఆమె కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

## మెగా డీఎస్సీ నుండి గిరిజన ప్రాంత పోస్టు లు మినహాయింపు చేసి ఐటీడీప ద్వారా గిరిజన ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి..

**ఎజేఏసీ పార్వతిపురం మన్యం జిల్లా కమిటీ**

**కురుపాం, పెన్ పవర్, మే-17,**ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఎజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏ ఎదుట ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి (ఏజేఏసీ) పార్వతిపురం మన్యం జిల్లా తరఫున శనివారం రిలే నిరాహార దీక్ష ముడువ రోజు కొనసాగించడం జరిగింది



ఈ నిరాహార దీక్షలో ఇటీవల డీఎస్సీ 2025 మెగా డీఎస్సీలో 881 గిరిజన ప్రాంత పోస్టులు కలిపిన నేపథ్యంలో ఆ పోస్టులును మినహాయింపు చేసి ఐటీడీఏ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసిల తోనే నియామకాలు చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి (టిఏసి) తక్షణమే ఏర్పాటు చేసి రద్దయిన జీవో నెంబర్ మూడు స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చి గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకు వచ్చే విధమైన చట్టం తీసుకువస్తామన్న ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని, ఈ రిలే నిరాహార దీక్ష సందర్భంగా ప్రభుత్వానికి కోరడమైనది. లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతంగా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ చైర్మన్ కొండగొర్రి ధర్మారావు, ఆరిక నీలకంఠం సెక్రెటరీ కె. జయన్న , వైస్ చైర్మన్ లు డి సీతారాం, రామకృష్ణ, చంద్రశేఖర్, మల్లయ్య, గిరిధర్, సాయిబాబు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు టి సత్యనారాయణ, వై.సూర్యనారాయణ, డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిక



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 17:**పెంటపాడు మండలం లో పలువురు వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు జనసేనలో చేరారు. శనివారం

పెంటపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన సమావేశం జరిగింది.

తాడేపల్లిగూడెం ఎం వి ఆర్ గ్రాండ్ లో జనసేన పార్టీ సమావేశంలో జట్లపాలెం నుండి ఎంపీటీసీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, సర్పంచ్ కండవల్లి మణి రాజు, మాజీ సర్పంచ్ కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గుమ్మల్ల రత్నరాజు, సొసైటీ బోర్డ్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ కట్టు బోయిన భాస్కర్ చెట్ల పాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుదెళ్ల భాస్కర్ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి శాసనసభ్యులు శ్రీనివాస్ జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ గడిచిన 10 నెలల కాలంలో ఎవరినీ కించపరచలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో అహంభావాలకు దూరంగా ఉన్నాడే ప్రజలకు చేరువగా ఉంటామని ఆయన అన్నారు. వైసిపి ఓటమి అని, నేడు ప్రజలు వారిని తిరస్కరించి కూటమికి కర్తవ్యాన్ని గుర్తు చేశారని అన్నారు. ఎంపీటీసీ ,జడ్పిటిసి, సర్పంచ్ పదవులు చేస్తున్న వారందరూ నేడు కూటమిలో ప్రజల మధ్య తిరుగుతున్నారు అంటే దానికి కారణం పవన్ కళ్యాణ్ అన్నారు. రాజకీయాల్లో శత్రుత్వాలను పెంచుకుని పోతే ప్రజలకు సేవ చేసే సమయం తగ్గుతూ పోతుందని, కావున ఉన్న సమయాన్ని సద్వినియోగపరుచుకుని ఈ ఐదేళ్లపాటు ప్రజాసేవలో ప్రతి నాయకుడు నడుం బిగించి ముందుకు రావాలని అన్నారు. బెదిరింపులు,కత్తులు, బాంబులు చూపించి ప్రజల వద్ద నుండి ఓట్లు అడిగే పద్ధతిని మార్చుకోవాలని లేకుంటే వైసిపి ప్రభుత్వం మరోసారి సినిమా చూడాల్సి వస్తుందని అన్నారు. 10 నెలల కూటమి పరిపాలకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న జగన్ కు ఈడి కేసుల ద్వారా సినిమా కనబడుతుందని అన్నారు. వారి అరాచక పాలనలో మా నాయకుల పై నోరు పడేసుకున్న జగన్ కు ఈడి బుద్ధి చెబుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మధులత, పుల్లా బాబి, సబ్బా సుబ్బు, అడపా ప్రసాద్, మైలవరపు పెద్దబాబు, పైపోయిన రఘు, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, కుదుళ్ళ శ్రీనివాస్, ఎంపీటీసీలు సర్పంచులు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి.

-ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్ మే 17:**ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతనంగా నియమితులైన పార్టీ నాయకులు బాధ్యతగా పనిచేసి పార్టీని బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీలో పదవులు నియామకం జరుగుతుందని త్వరలోనే ఇంకా మిగిలిన పదవులు పార్టీ ప్రకటిస్తుందని గిరిబాబు అన్నారు. నియోజకవర్గంలో పార్టీలో కష్టపడి పని చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే లక్ష్యంగా పనిచేయడమే కాకుండా, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గంలో గ్రామ కమిటీలను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసిందని త్వరలోనే గ్రామ కమిటీలను పూర్తి చేసి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరం కలిసి పని చేద్దాం అన్నారు.

## ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో. ఉచిత హొమియో వైద్య శిబిరం.



**మండపేట. పెన్ పవర్.మే 17:** ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండపేట మండలం అర్తమూరు లో 183వ ఉచిత హొమియో శిబిరాన్ని నిర్వహించారు. ద్వారపూడి కరణం రామచంద్ర రావు, రాజమండ్రి రామచంద్రం ఈ శిబిరాన్ని ప్రారంభించారు. రామచంద్ర రావు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి పరిసర ప్రాంత ప్రజలకుఈ హొమియో వైద్యాన్ని అందిస్తూన్న సంస్థ సేవలు కొనియాడారు. కుట్టు మిషన్ కేంద్రాలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూన్నారని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక అర్తమూరు గ్రామాన్ని నడిపిస్తున్న బులిస్వామి రెడ్డి కి వెంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. రామచంద్రం మాట్లాడుతూ వైద్యో నారాయణో హరిః అనే సూక్తిని అక్షరాల ఈ పరిసరప్రాంత ప్రజలకు అందించడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. రాజమహేంద్రవరం డాక్టర్ అల్లు రామలింగయ్య హాస్పిటల్ హొమియో వైద్యులు డాక్టర్ షేక్ షిఫ్తజ్ జాని, డాక్టర్అల్లంశెట్టి స్నేహ సమీరా డాక్టర్ విటంశెట్టి సాయి రత్నం, జాన్ మోషే ,పద్మావతి పాల్గొని వారి సేవలను అందించారు.రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా 180 మందికి మందులు ఉచితంగా ట్రస్ట్ ద్వారా అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ సత్తి బులిస్వామి రెడ్డి మాట్లాడుతూ ఈ 183 క్యాంపులు తాము నిర్వహించామంటే ట్రస్ట్ కుటుంబ సభ్యులు డాక్టర్ అల్లు రామలింగయ్య వైద్య బృందం సహకారంతో నిర్వహించగలిగినట్లు చెప్పారు. ఈ హొమియో కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ సత్తి సత్యనారాయణ రెడ్డి వైస్ చైర్మన్ సత్తి లక్ష్మణ్ రెడ్డి, ట్రస్ట్ కన్వీనర్స్ కోనాల సత్తిరెడ్డి తాడి కోదండ రామారెడ్డి, తాడి సుబ్బిరెడ్డి, ఓగిరెడ్డి రామారెడ్డి,తాడి శ్రీనివాస్ రెడ్డి , ఎస్వివి సత్యనారాయణ రెడ్డి, కే బి ఎస్ ఎన్ రాజు ,వెలగల శివారెడ్డి, ఉద్దగిరి ఆంజనేయులు, జి వి ఎస్ ఎన్ మూర్తి,తాడి రామారెడ్డి, మండ నాగిరెడ్డి. కొవ్వూరి గంగిరెడ్డి , హేమలత, నాగరత్నం అప్పలరాజు పాల్గొన్నారు.

# గోవాడ షుగర్ ఫ్యాక్టరీCEO గారికి వినతి పత్రాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు

**చోడవరం పెన్ పవర్ మే 17**: గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి. వచ్చే సీజన్కు క్రషింగ్ కు ప్రారంభం చేయాలి. రైతులకు భరోసా కల్పించాలి. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వరఫరా చేయాలి.

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ 2024-25 సీజన్లో అనేక ఒడిదుడుకుల మధ్య నడవడంతో వచ్చే సీజన్లో ఫ్యాక్టరీ నడుస్తుందో లేదోనని రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ వాదనను బలం చేకూర్చే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం కూడా ఇప్పటి వరకు వచ్చే సీజన్ కు సంబంధించి ఎటువంటి బహిరంగ ప్రకటన చేయకపోవడంతో చెరుకు పంట వేయడానికి రైతులు సుముఖంగా లేరు. దీనికి తోడు 2023-24 సీజన్లో సుమారు 5 కోట్ల రూపాయలు, 2024-25కు సంబంధించి సుమారు రూ.27 కోట్లు మొత్తం రూ.32 కోట్ల వరకు రైతులకు చెల్లించాల్సి వుంది. కార్మికులకు కూడా 4 నెలల జీతాలు చెల్లించలేదు. ఈ పరిస్థితుల్లో ఫ్యాక్టరీ భవిష్యత్తై యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే రైతులకు భరోసా ఇచ్చే విధంగా ఫ్యాక్టరీ వచ్చే సీజన్లో నడుపుతామని వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం. చెరుకు కాటాలు, చెరకు పండించే గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ, దండోరా, మైక్ ప్రచారం లాంటి సాధనాల ద్వారా ప్రచారం చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం.

ఇప్పటి వరకు ఉన్న బకాయిలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఫ్యాక్టరీ ఆధునీకరణకై స్థానిక రెండు నియోజకవర్గం ప్రజాప్రతినిధుల ద్వారా ఒత్తిడి తెచ్చి గ్రాంటు రూపంలో నిధులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాం. లేకపోతే సుమారు 11 మండలాల చెరుకు రైతులు, కార్మికులు రోడ్డున పడతారు. జిల్లాలో ఉన్న ఏకైక గోవాడ షుగర్ ఫ్యాక్టరీని కాపాడాలని కోరుతున్నాం.

ఈ క్రింది తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

1. 2023-24,2024-25 సీజన్లో చెరుకును తోలిన రైతులకు ఇవ్వాల్సిన పూర్తి బకాయిలన్నీ వెంటనే చెల్లించాలి. దీనికి స్పష్టమైన తేదీని (సమయం) ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి.
2. వచ్చే సీజన్లో ఫ్యాక్టరీ క్రషింగ్పై యాజమాన్యం, ప్రభుత్వం బహిరంగ ప్రకటన వెంటనే చేయాలి. స్పష్టమైన ప్రకటన చేసి రైతులకు చెరుకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు వంటివి వెంటనే సరఫరా చేయాలని కోరుతున్నాం.
3. వచ్చే సీజన్లో ఫ్యాక్టరీ సజావుగా నడవాలంటే సంవత్సరాంతంలో చేయాల్సిన ఓవరాయిలింగ్ పనులకు తగిన నిధులను గ్రాంట్ రూపంలో మంజూరు చేసి ఫ్యాక్టరీ నడిచేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరుతున్నాం.
4. ఫ్యాక్టరీలోని కార్మికులకు బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి.
5. ఫ్యాక్టరీ ఆధునీకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించి ఆధునీకరణపై స్పష్టమైన ప్రకటన చేయాలి..





ఈ కార్యక్రమంలో జి.నాయనబాబు ఏ.పి. రైతు సంఘం, జిల్లా కోశాధికారి ఎస్.వి.నాయుడు, అ.వి.శ్రీనివాసరావు ఎ.పి. రైతు సంఘం, జిల్లా ఉపాధ్యక్షులు వీన్. సత్యనారాయణ కౌలు సంఘం నాయకులు, కద్రి అప్పారావు ఎ.పి. రైతు సంఘం, జిల్లా అధ్యక్షులు రైతులు కంఠరెడ్డి నర్సిహులు, బోను దేముళ్ళు, శరగడం అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## జనసేన మండల నాయకులు వ్యాఖ్యలుఖండించాం

- వైఎస్సార్సీపీ గిరిజన నేతలు



**చింతపల్లి పెన్ పవర్ మే 17 :-** జనసేన నాయకులు ఉల్లి సీతారాం, కిముడు కృష్ణమూర్తి చేసిన విమర్శలను వైఎస్సార్సీపీ గిరిజన నేతలు తీవ్రంగా ఖండించారు. మా పార్టీని, నాయకులను విమర్శించే అర్హత జనసేన నేతలకు లేదని వారు విమర్శించారు. మా పార్టీకి చెందిన నాయకులను కండువాలు కప్పి తమ పార్టీకి చేర్చుకున్నట్టు తప్పుదోవ పట్టే ప్రకటనలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. వైఎస్సార్సీపీ గిరిజన నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పార్టీ అధికారంలో లేకపోయినా నైతికత, నిజాయితీ, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని పేర్కొన్నారు. ఈవీఎంల గాలి వీచినా ఇద్దరు శాసన సభ్యులను, ఒక పార్లమెంటు సభ్యుణ్ని గెలిపించగలిగామని గుర్తు చేశారు. కూటములు ఎన్ని ఏర్పడ్డా గిరిజన ప్రాంతాల్లో వైఎస్సార్సీపీకి సంపూర్ణమద్దతే లభిస్తుందనితెలిపారు. మా పార్టీపై వ్యాఖ్యలు చేయాలంటే ముందు తగిన స్థాయిని సాధించాలంటూ జనసేన నేతలపైవ్యంగ్యంగాస్పందించారు. తప్పుడు ప్రచారాలను విరమించాలని, చేతనైతే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఎం. లోవరాజు, వార్డు నంబర్ ప్రతినిధి పొట్టిక లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు పిండి రమణ, బొండా బుజ్జి బాబు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో స్వచ్ఛంధ్ర,స్వర్ణాంధ్ర



**డుంబ్రిగుడ,పెన్ పవర్,మే17:-** స్వచంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డుంబ్రిగుడ మండల కేంద్రంలో అరకు ఆటవి రేంజ్ అధికారి శ్రీనివాస్, అటవి సిబ్బంధి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ ఎం గీత మాట్లాడుతూ ఇంటిపై కప్పు మిద్దెలు, తోటల్లో మొక్కలు నాటె పనులు చేపట్టాలని కోరారు.సౌర ప్రతిబింబించే తెలుపు పెయింట్లను ఇంటి మేడపైనా వేసుకోవలని, భవిష్యత్తు తరాలకు నీటి సంరక్షణ చాలా అవసరమని, సంరక్షణ పద్దతులు ట్రెంచులు తవ్వడం వంటి పనులు చేపట్టాలన్నారు. ఈ వేసవిలో మట్టి కుండలతో నీటి సధుపాయం చేయలని, పక్షుల కోరకు మట్టి గిన్నెలతో నీరు ఉంచాలని చెప్పారు. అడవుల వలన లాభాలు, పునర్వినియోగ సీసాలు మాత్రమే ఉపయోగించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిర్మూలించలాని, వాటి వల్ల కలిగే నష్టాలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రజాప్రతినిధుల చేత మొక్కులు నాటించి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటరావు,అటవీ శాఖ అధికారులు అప్పన్న, రేణుఖ,బీట్ ఆఫీసర్ పి ఉద్దంగి,పీసీసీ డెలిగేట్ సభ్యుడు పి చిన్నస్వామి,పరశురామ్ పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ అవసరం మాకు లేదు.

- మా భూములు కలసి ఉండబట్టే స్పందిస్తున్నా.
- కవడం కాసులమ్మ

**చింతపల్లి పెన్ పవర్ మే 17:-**:జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా అంతర్ల గ్రామంలోని బస్సు షెల్టర్ తొలగింపునకు గురి కావడంతో ఆ స్థలాన్ని మరో వ్యక్తి ఆక్రమిస్తున్నందున అడ్డుకోవడం జరిగిందని స్థానిక యువకులు మండల రెవిన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వివిధ పత్రికలలో ప్రచురించిన కథనాలపై స్పందించిన కవడం కాసులమ్మ స్పందించారు. బస్సు షెల్టర్ వద్ద తమకు చెందిన భూములు ఉన్నాయని, తాము ఎవరి వద్ద కబ్జా చేయవలసిన అవసరం లేదని, కావున పత్రికలలో వార్త ప్రచురించే ముందు వాస్తవాలను తెలుసుకొని ప్రచురించాలని కోరుకుంటున్నట్లు శనివారం ఆమె ఖండన ఇచ్చారు.

## 11 లక్షల వ్యయంతో ఎల్ఈడి బల్బులు పంపిణీ.

- నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత.



**డుంబ్రిగుడ,పెన్ పవర్,మే 17:-** ఎంపీ నిధుల నుంచి రూ 11 లక్షల వ్యయంతో ఎల్ఈడి బల్బులు పంపిణీ చేస్తున్నట్లు అరకు ఎంపీ తనుజరాని అన్నారు. మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం 18 పంచాయితీల సర్పంచ్ లు, ఎంపిటిసిలకు, కార్యదర్శులకు ఎల్ఈడి బల్బులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు . మండల వ్యాప్తంగా 256 వీధి. దీపాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి మారుమూల గిరిజన గ్రామాలకు వెలుగులు కల్పించాలని మండల ప్రజా ప్రతినిధులకు ఆమె సూచించారు. పంపిణీ చేసిన బల్బులు ప్రతి గ్రామాల గిరిజనలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ, వైస్ ఎంపీపీ లలిత, ఆనందరావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శేమునాపల్లి లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగామేము సైతం అంటూ ప్రజలు .





**చోడవరం పెన్ పవర్ మే 17:**చోడవరం మండలం శేమునాపల్లి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో గ్రామం లో మేము సైతం గ్రామ శుభ్రత లో భాగం అని సచివాలయం సెక్రటరీ అధీనంలో సర్పంచ్ బోగేష్, ఎక్స్ సర్పంచ్ జయ ప్రకాష్,రిటైర్ ఎంఇఓ నూకరాజు టీడీపీ పెద్దలు దాడి వెంకట అప్పారావు, దాడి రమేష్, ఏఎన్ఎం మేడం, ప్రజలు ప్రతిజ్ఞ లో పాల్గొని రామ కోవిలా దగ్గర చుట్టూ కాలవదగ్గర క్లీన్ చేసారు

## డిసైర్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవి శిబిరం






**గాజువాక: పెన్ పవర్,మే17:**హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత పిల్లలకు ఆశ్రయం కల్పిస్తూ అండగా నిలుస్తోన్న డిజైర్ సొసైటీ ఏటా మాదిరిగా ఈసారి మూడు రోజుల పాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు.విశాఖ జిల్లా,గాజువాక సమీప%శీ%లోని సొసైటీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకుడు జి.రవిబాబు పాల్గొని మాట్లాడారు.పిల్లల్లో ఆత్మసో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం ప్రతి సంవత్సరం వేసవి శిబిరాలు నిర్వహించి వారిలో చైతన్యాన్ని నింపుతున్నట్లు తెలిపారు.దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లో ఉన్న సొసైటీ కార్యాలయాల్లో వేలాది మంది సేద తీరుతున్నారని చెప్పారు.వారి ఆలనా పాలనా చూస్తూ ఆరోగ్య సమస్యలు తెలుసుకు%శీ%టూ వారిని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.భవిష్యత్ లో మంచి మంచి కార్యక్రమాలు నిర్వస్తామని తెలిపారు.అనంతరం విద్యార్థులకు పోషకాహార కిట్లు,స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ఏజె స్టాలిన్,ఎస్వీకే పరశు రాం,ఎన్ఆర్ఐ సుధీర్ రెడ్డి,పూర్ణిమ,రాధ,నీలిమ,గాజువాక సొసైటీ ప్రతినిధి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో ఘనంగా. స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర.







- చలవేంద్రం. ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు.

**హుకుంపేట పెన్ పవర్ మే 17** హుకుంపేట మండల కేంద్రంలో మూడోవ. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పలు కార్యక్రమం లు హుకుంపేట లో నిర్వహించారు. జరిగింది. ఎమ్. జి.ఏన్. ఆర్. జి. సి.జాబ్ కార్డు ఎవరు అయితే కలిగి ఉంటారో. వాళ్ళు కు కంపోస్ట్ ఫిట్ (ఏరువులు సేకరించి ఉంచే స్థలం) ఏర్పాటు చేసుకోడానికి సర్పంచ్ పూర్ణిమ చేతులు మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి హుకుంపేట మండల కేంద్రంలో ఉన్న బస్సు షెల్టర్ దగ్గర చలి వేంద్ర ఏర్పాటు చేసారు అనంతరం సంత లో ప్లాస్టిక్ నిషేధం పై ర్యాలీ నిర్వహించారు. చెట్టు నీరు కార్యక్రమం ద్వారా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. తరువాత పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పూర్ణిమ, సెక్రటరీ సత్యనారాయణ, డి. టి. కృష్ణరావు, ఎమ్. ఈ. వో. ఈశ్వరరావ్, సీ.డీ.పీ.ఓ. బాల చంద్రమణి, ఈ. వో. పి. ఆర్. డి. పరమేష్, ఆర్. ఐ. సీతమ్మ, వి.ఆర్. వో. రత్న కుమారి, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ లు, తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన కూడలిలో తిరంగా యాత్ర - అమరులైన సైనికులకు ఘన నివాళి





**గాజువాక: పెన్ పవర్,మే17:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు పురస్కరించుకొని గాజువాక నియోజవర్గం కూటమి పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర, ఆపరేషన్ సింధూరిలో అమరులైన వీరులకు ఘనమైన నివాళి అర్పించారు .గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇన్చార్జ్ కోన తాతారావు , బిజెపి ఇన్చార్జ్ కరణం రెడ్డి నరసింహారావు , మాట్లాడుతూ కులాలకు మతాలకు వర్గాలకు అతీతంగా దేశ సమైక్యత సమగ్రతలకు ప్రతికలు ఇటువంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనిక సోదరులకు నివాళులర్పించాలని అన్నారు. ఆపరేషన్ సింధూరిలో భాగంగా తమ సింధూరం ఈ దేశం కోసం త్యాగం చేసిన ఘనత అమరులైన సైనిక సోదరుల భాగస్వాములకు అమరులైన సైనిక సోదరుల తల్లిదండ్రులకు దక్కుతుందన్నారు అన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యలను సమర్థవంతంగా తిప్పుకొట్టి భారత సైనికుల పోరాటపాటవాలను ప్రపంచానికి చాటిన త్రివిధ దళాల సైనిక సోదరులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్,87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్,79 వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు,జనసేన రాష్ట్ర నాయకులు గౌడసాల అప్పారావు ,గంధం వెంకటరావు,రాష్ట్ర నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. టిడిపి నాయకులు 66వ అధ్యక్షుడు గోమాడ వాసు , 72 వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు , 74వ అధ్యక్షుడు వియ్యపు కొండబాబు , జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వశుద్ధి అనంత లక్ష్మి, జనసేన వార్డు ఇన్చార్జ్ రౌతు గోవిందరావు , ఖాజా, శ్రీనివాసరావు గవర సోమశేఖర్, బిజెపి నాయకులు గూడూరు శంకర్రావు ,బోండా ఎల్లాజీ , అధిక సంఖ్యలో టిడిపి జనసేన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ..

# స్వచ్ఛ్ ఆంధ్ర దివాస్ ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీ




**విశాఖ దక్షణం, పెన్ పవర్, మే 17** :విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనస భ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ కింగ్ జార్జ్ ఆసుపత్రి నందు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది, మొదటిగా రోగుల సౌకర్యార్థం క్యాజువాల్టీ నందు ఏర్పాటు చేసిన సెంట్రల్ ఏ సి ని ప్రారంబించారు, తరువాత పర్యావరణ పరిరక్షణలో భాగంగా అవుట్ గేట్ సమీపములో మొక్కలు నాటడం జరిగింది, తరువాత రోగుల సౌకర్యార్థం %వా%4 వార్డు పైన క్రొత్తగా 40 పడకలతో ఏర్పాటు చేసిన జనరల్ మెడిసిన్ వార్డులను ప్రారంభించారు, తరువాత కమాండ్ కంట్రోల్ సిస్టంకు అనుసంధానిస్తూ ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను ప్రారంభించారు.అనంతరం మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగముగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద బీట్ ద హీట్ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డా,పి.శివానంద గారు ప్రసంగిస్తూ ఎండ దెబ్బ వలన కలిగే సమస్యలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేస్తూ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ కింగ్ జార్జ్ ఆసుపత్రి అభివృద్ధి కి అందించే సహాయ సహకారాలుకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కేజీహెచ్ లో ఎన్నడూ లేని విధం గా అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా, ఇటు ప్రభుత్వంతో అటు సి ఎస్ ఆర్ నిధులతో కేజీహెచ్ మరింత అద్భుతంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యం అని చెప్పారు. రానున్న రోజులలో మరిన్ని సౌకర్యాలు ఏర్పా టు చేయుటకు ప్రణాళిక రూపొందించా మని తెలియజేశారు. అనంతరం స్థానిక ఉద్యోగులు, ప్రజలతో కలిసి స్వచ్ఛ్ ఆంధ్ర దివాస్ ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. చివరిగా కే జి హెచ్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

ఈ పలు కార్యక్రమాలలో ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. కె. వి. ఎస్. ఎం. సంధ్యా దేవి, డిప్యూటీ సూపరింటెండెంట్లు, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, అడ్మినిస్ట్రేటర్ , ఆర్ ఎమ్ ఓ లు, నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది , మినిస్టీరియల్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 12 వ వార్డ్ నెహ్రూనగర్ లో స్వచ్ఛ సర్వేక్షన్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 17:**విశాఖ తూర్పు నియోజకవర్గం,12వ వార్డు నెహ్రూ నగర్ లో ప్రతి నెల మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్ఛ - సర్వేక్షన్ వారోత్సవాలలో పాల్గొన్న కూటమి నాయకులు ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాల పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని అలాగే ఈ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని, ఓఆర్ఎస్ పౌడర్ కలిపిన నీటిని త్రాగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం గారు, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు,సెక్రటరీ పోతిన భరత్,ఉపాధ్యక్షులు కొత్తలి గోపాల్,రాగుల తిమోతి, పందిరి నర్సింగ్,పైడి మల్లేశ్వర్రావు,రాపర్తి గణపతి, ధనాల ఈశ్వర్రావు,రాజు, కాంతారావు,సచివాలయం శానిటేషన్ సిబ్బంది, సూపర్వైజర్లు,ఆర్పీలు,స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వంచుల పంచాయితీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడేరు అసెంబ్లీ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం కొరకు చర్చించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుండే సన్నద్ధం కావాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోత్తూరు గంగరాజు, అరడ సత్తిబాబు, గేమ్మెలి జోగిరాజు, లొంజా గణపతి, లక్ష్మణరావు ఉప సర్పంచ్ శ్రీధర్, కొమ్ములు రఘునాథ్,చిన్నబ్బాయి చిట్టిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మర్యాదపూర్వక కలిసిన ఎంపీటీసీ నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 17:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దాడి వీరభద్రరావును అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పాడేరు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి నాగమణి మాట్లాడుతూ పాడేరు అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరితో కలసి ఉమ్మడి మాజీ మంత్రిని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే గిడ్డి ఈశ్వరి తో కలిసి పనిచేయటం చాలా సంతోషంగా ఉందని, ఆమె అడుగుజాడలలో కూటమిలో పని చేస్తానని తెలిపారు.

## పీకే గూడెంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ పీకే గూడెంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆర్ వి నగర్ వారి ఆదేశాల మేరకు గూడెం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రీమెలా వీరభద్రం, సపర్ల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజ్ కుమార్ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వేడిని తట్టుకోవటం ఎలా అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దామనాపల్లి లో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 17**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో ఈవో పిఆర్డి పాపారావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈవోపీఆర్డి మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని వివరించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర యొక్క లక్ష్యం వివరించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ డీఈ కరుణ మరియు ఏఈ కళ్యాణ్ లతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం దామనాపల్లిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్న ఫారం పాండ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫర్ అసిస్టెంట్ పాత్రుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, సర్వేయర్ బుజ్జిబాబు, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, వీఆర్పీలు సత్తిబాబు, వివేకానంద దొర,ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ నిధులతో





**34 లక్షలు రూపాయ లుసామాజిక భవనం ప్రారంభం**

**ములగాడ, పెన్ పవర్, మే 17** :కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి పశ్చిమ నియోజకవర్గం లో 58 వార్డ్ పిలకవాణిపాలెం గ్రామంలో సామాజిక భవనం 34 లక్షలు రూపాయలు తో నిర్మించిన మొదటి అంతస్తు భవనం ను పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు ప్రారంభోత్సవం చేశారు. అలాగే శ్రీరాంనగర్ గ్రామం లో 7లక్షలు విలువ గల వాటర్ ప్లాంట్ ను మరియు బహిరం గ వ్యాయమశాల 4 లక్షలు రూపాయలు తో నిర్మించిన దానిని గణబాబు ప్రారంభోత్సవము చేశారు.

ఈ కార్యక్రమం లో కోరమాండల్ కంపెనీ నుంచి ఎం. జ్ఞానసుందరం, యూనిట్ హెడ్, రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు డీజీఎం హెచ్.ఆర్, జయగోపాల్ సిఎస్ఆర్ హెడ్, కార్పొరేట్ సి ఎస్ ఆర్, శేషాపు వెంకటరమణ, సిఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ మరియు పిలకవాణిపాలెం గ్రామ పెద్దలు చుక్క కనకరెడ్డి, పిలక వెంకటరమణ రెడ్డి, శ్రీరాంనగర్ గ్రామ పెద్దలు వల్లంశెట్టి శ్రీనివాస్, అర్ధని యాతేం ద్ర శ్రీధర్ నాథ్ పాల్గొన్నారు.

## చెరువుల్లో ధాన్ ఫౌండేషన్ చేపట్టిన అభివృద్ధి పనులు

**చెరువుల పునరుద్ధరణ మొదలు పెట్టి ప్రణాళికా బద్ధంగా పూర్తి చేస్తాము గంటా రవితేజ**





**భీమిలి, పెన్ పవర్, మే 17.** :కాపులుప్పాడలోని పోతివాని, బడవ చెరువుల్లో ధాన్ ఫౌండేషన్ చేపట్టిన అభివృద్ధి పనులను టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ శనివారం పరిశీలించారు. ప్రాజెక్ట్ క్యాస్కేడ్ పేరుతో ఈ ఏడాది జనవరి 22 న శ్రీకారం చుట్టిన చెరువు పునరుద్ధరణ పనుల పురోగతిని ఆయన తెలుసుకున్నారు. నీటి ప్రవాహం, నిల్వ సామర్థ్యం మెరుగుకు అవసర మైన పూడిక తీత సహా సహజత్వాన్ని తీసుకు వచ్చే పనులను పూర్తి చేశామని ధాన్ పౌండేష న్ ప్రతినిధులు రవితేజకు వివరించారు. పోతి వాని చెరువులో రెండో దశ పనులతో పాటు దేవదావని, కంబళ చెరువుల పునరుద్ధరణ కూడా త్వరలోనే మొదలు పెట్టి, ప్రణాళికాబ ద్ధంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సుస్థిర నీటి నిర్వహణ కోసం ధాన్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని, నిబద్ధతను రవితేజ ప్రశంసించారు. గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తున్న కలుషిత నీటి సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు, ధాన్ పౌండేషన్ ప్రతినిధులను ఆయన కోరారు. అలాగే ఆనందపురం పోర్లవాని చెరువు, మర్రి చెరువును సందర్శించారు. ఈ రెండు చెరువు ల్లోనూ పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు.దాతల సాయంతో స్కూల్లో మౌలిక వసతులు, ఆనంద పురం మండలం శిర్లపాలెం హైస్కూల్ లో మౌలిక వసతులు కల్పిస్తామని గంటా రవితేజ హామీ ఇచ్చారు. స్కూల్స్ సందర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలు, ప్రభుత్వ నిధులతో స్కూల్ ప్రహారీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణం, కంప్యూటర్ ల్యాబ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. టాయ్ లెట్ల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా వాటిని శుభ్రంగా ఉంచాలన్నారు. ఎం.ఇ.ఓ. కె గంగరా జు, హెడ్ మాస్టర్ శారద, టీడీపీ నాయకులు తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, చందక అప్పలరాజు, షినగం రామారావు, మీసాల సత్యనారాయణ, కంటుభుక్త సుమం త్, కాళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విమ్స్ లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

- రోగులకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పంపిణీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 17:**విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం రోగులకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు.కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల థీమ్ అయిన బీట్ ద హీట్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వేసవి వేడి నుంచి ఎలా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు.. శరీరం డిహైడ్రేషన్ కాకుండా ఓఆర్ఎస్, మజ్జిగ వంటి పానీయాలను సేవిస్తుండాలని సూచించారు.. శరీరానికి చల్లదనాన్ని కలిగించే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు..


## యెర్నిమాంబ అమ్మవారి తొలేళ్ళు ఉత్సవం

- సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- అమ్మవారి ఊరేగింపు లో భక్తులతో కలిసి నడిచిన ఎమ్మెల్యే
- కనులపండుగగా అమ్మవారి ఊరేగింపు మహోత్సవ వేడుక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 17** :శ్రీ శ్రీ శ్రీ యెర్నిమాంబ అమ్మవారి తొలేళ్ళు ఉత్స వం సందర్భంగా పూర్ణ మార్కెట్ దుర్గాల మ్మ ఆలయం నుంచి నుంచి ప్రారంభమైన ఊరే గింపులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొ న్నారు. అమ్మవారి వాహనమైన అశ్వము గుర్రంతో కూడిన రధముపై శ్రీ అమ్మవారి ఉత్స వమూర్తి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి ప్రతిమలు ఊరేగింపు తో నాదస్వర వాయిద్యమాలతో ,కోలాటంతో వివిధ రకములు వేషములతో త్వరగా మాల యం నుంచి దుర్గాలమ్మ ఆలయం నుంచి కొబ్బ రి తోట అచ్చంపేట జ్ఞానాపురం మీదుగా ఊరే గింపు కొనసాగింది కార్యక్రమంలో భారీగా అమ్మ వారి ప్రతిమలతో భక్తులు,టిడిపి,జనసేన, బిజెపి నాయకులు,ఈవో సురేష్ పాల్గొన్నారు..

## బెహరా భాస్కరరావును కలిసిన జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఏఈ



**గోపాలపట్నం, పెన్ పవర్, మే 17 :** జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఎ.ఇ.హరి బహుదూర్ నియమితులైన సందర్భంగా సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కంపర కోటీశ్వరరావు, గోవిందు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉష్ణతాపం నుంచి ఉపశమనం పొందేలా కలెక్టరేట్లో వైద్య శిబిరం

- ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర
- బీట్ ద హీట్ థీమ్ లో భాగంగా మొక్కలు నాటి, ప్రజలకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసిన ఉద్యోగులు
- మొక్కలు నాటిన జేసీ మయూర్ అశోక్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 17 :**రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మూ డో శనివారం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమా లు ముమ్మరంగా సాగాయి. అధికారులు, సి బ్బంది ఉత్సాహంగా భాగస్వామ్యమ య్యారు. ఆయా కార్యాలయాల పరిధిలో పచ్చదనం పెంపొందేలా మొక్కలు నాటారు. వాటికి నీరు పోసి సంరక్షణ కోసం కంచెలు వేశారు. ఉష్ణతా పం నుంచి ఉపశమనం పొందేలా సాధారణ పౌరులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ వేడిమి నుంచి బయట పడేలా జాగ్రత్తలు సూచించారు. బీట్ ద హీట్ అనే నినాదాలు చేస్తూ కొన్ని కార్యాలయాల అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీలు చేపట్టారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఆయా కార్యాలయాల అధికారులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో బీట్ ద హీట్ అనే థీమ్ పై అధికా రులు, సిబ్బంది స్వచ్ఛందంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు.కలెక్టరేట్లో మొక్కలు నాటిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్లి
పచ్చదనం పెంపుదలలో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని పార్కులో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ మొక్కలు నాటారు. చుట్టూ గొయ్యి తవ్వి నీరు పోశారు. గార్డెన్లోని చెత్తను తొలగించారు. పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రలో భాగంగా ఉష్ణతాపం నుంచి ఉపశమం పొందేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేయగా అధికారులు, సిబ్బంది ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించు కున్నారు. కొంతమందికి ఓఆర్ఎస్ అందించా రు. ఉష్ణతాపం నుంచి ఉపశమనం పొందేందుకు ప్రాథమిక చిట్కాలు చెప్పారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు పలు సూచనలు చేశారు. మొక్కలు నాటిన అనంతరం జాయింట్ కలెక్టర్ సంబంధిత వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడ సేవలను పరిశీలించారు. కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని సామూహిక ప్రతిజ్ఞ చేశారు.సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ పరిధిలో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై వచ్చీపోయే కార్మికులకు, ఆటో వాలాలకు, ప్రయాణికులకు కార్యాలయ అధికారులు, సిబ్బంది మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి. రమణ, ఇతర అధికారులు మల్లికా ర్జున, నారాయణరావు, శ్రీనివాసరావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధి గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంకుడు గుంతలు తవ్వటం, మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం వంటి పలు కార్యక్రమాలను చేపట్టారు. గ్రామస్తులను చైతన్యపరిచేందుకు ర్యాలీ మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి వేడికి దూరం చేయటం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జికే విధి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్ర సుభద్ర, ఉప సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ రిమెల రాజేశ్వరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, మాజీ జెడ్పిటిసి నళిని, వెలుగు ఏపీఎం సూర్యారావు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జీకే వీధి ఈసీ శ్రీనివాస్ సిబ్బంది హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## మనమంతా వైయస్సార్సీపి కుటుంబం

## వివాహ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 17 :**జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేసే మనమంతా వైయస్సార్సీపి కుటుంబమని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. దక్షిణ వైసీపీ శ్రేణులకు కొండంత అండగా వాసుపల్లి సేవలందిస్తున్నారు. వారికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తూ కష్టాలలో.. శుభకార్యాలలో కూడా వారితో పాలుపంచుకుంటున్నారు. దీనిలో భాగంగా శనివారం సాయంత్రం 27వ వార్డు వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ పిల్లి అజయ్ రెడ్డి పిల్లి రజిని రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవంలో పాల్గొ ని శు భాకాంక్షలు తెలియజేసారు. తిరుమల తిరుపతి శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించి దంపతులకు దీవెనలు అందజేశారు. దక్షిణంలో పార్టీ ప్రతిష్టకు నిరంతరం సేవలు అందించడం తోపాటు, వైఎస్ఆర్సిపి బలోపేతానికి తనతో నమ్మకంగా నడిచే దక్షిణ వైసీపీ శ్రేణులకు వాసు పల్లి గణేష్ కుమార్ బంధువులా తోడుంటున్నా రు.వైయస్సార్సీపి కుటుంబంతో కలిసి భవిష్య త్తులో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయ డమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఈ సంద ర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజే శారు.



ఈ కార్యక్రమంలో నాయకులు 27 వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సరవెశ్వర రెడ్డి, జీరు గురు మూర్తి, అప్పలరాజు,గంగాధర్, మౌలేష్, పలికాల వీరాజు, లక్ష్మి, కుమారి, పదనాభం రాజా తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్

**మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు**

**ఒక్క రోజునే డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.8.50 లక్షలు జరిమానాగా చెల్లించిన 85 మంది వాహనదారులు**

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మే 17. :**మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడిన వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానాను విజయనగరం అడిషనల్ జుడిషి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 17న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం ట్రాఫి క్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 85 కేసులు నమో దు చేసి, విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా,
మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి గారు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 85 మందికి రూ.8.50 లక్షలను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలి పారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనా లను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నార న్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీరోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగు లో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## బంద వీధి గ్రామంలో ఆదివాసీ హక్కులపై అవగాహన సదస్సు

- 500 మందితో భారీ సభ
- అధికారులు స్పందించాలని డిమాండ్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 17:**అల్లూరి జిల్లాలోని బంద వీధి గ్రామంలో, దారకొండ, గుమ్మిరేవుల, దుప్పులవాడ గ్రామపంచాయతీల ప్రజల ఆహ్వానంతో మే 17న మగ్రి కామయ్య ఆదిమాజాతుల సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సుమారు 500 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ ఆదిమాజాతుల సేవా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.అశోక్ మాట్లాడుతూ, ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై,చట్టాలపై, సామాజిక ధర్మంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు మరింత పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు.అలాగే, రహదారులు, మంచినీటి సమస్యలు, స్కూల్, అంగన్వాడీ భవనాల అభావం, సిసి రోడ్ల కొరత వంటి అనేక సమస్యలు ఈ ప్రాంత ప్రజలను వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.76 సంవత్సరాల స్వాతంత్రం వచ్చినా ఈ మారుమూల గిరిజన గ్రామాలు కనీస సౌకర్యాలకూ నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా కలెక్టర్ ఈ గ్రామాలను స్వయంగా సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు.బీసీవై పార్టీ అల్లూరి జిల్లా ఇన్చార్జి కే. రాజన్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంతో పాటు జిల్లాలోని ఇతర గిరిజన గ్రామాల పరిస్థితీ ఇదే రకంగా ఉందని, కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా కొన్ని గ్రామాల్లో ఖాళీ కుళాయిలే కనిపిస్తున్నాయని విమర్శించారు. అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జనసేన పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు మాట్లాడుతూ, ఆదివాసీల అభివృద్ధికి జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పెదవలస సర్పంచ్ వంశీకృష్ణ మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మగ్రి కామయ్య సేవా సంఘం సభ్యులు కే. జగన్, కే. బాలయ్య, పి. కృష్ణ, ఎస్. సురేష్, జి. పరమేష్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో విద్యుత్ తీగలు తెగిన ఘటనలోతప్పిన ప్రమాదం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 17:**పాడేరు నుండి జీకే వీధికి వెళ్లే ఆర్టీసీ బస్సు ప్రమాదాన్ని తృటిలో తప్పించుకుంది. శనివారం ఉదయం 8 గంటల సమయంలో జీకే వీధి సెంటర్ వద్ద బస్సు ఆగి ప్రయాణికులు దిగుతున్న సమయంలో, పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే విద్యుత్ తీగలు తెగిపడి నేలపై పడిపోయాయి.ఈ ఘటనను గమనించిన ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే పక్కకు వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ తీగలు బస్సుపై పడివుంటే ప్రాణాపాయ సంఘటన జరుగుండే అవకాశం ఉంది. ప్రయాణికులు అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.స్థానికుల కథనం మేరకు విద్యుత్ లైన్లో హెవీ లోడ్ కారణంగా తరచూ తీగలు తెగిపడుతున్నాయి. దీనిపై అధికారులు తక్షణం స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యువతకు రహదారి భద్రత, మహిళల భద్రత, సైబరు మోసాలు పట్ల అవగాహన



**క్షేత్ర స్థాయిలో మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్పరథం'తో ప్రచారం**

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మే 17 :**మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను యువతకు వివరించి, వారిని మాదకల్పం' కార్యక్రమాన్ని మరింత చేరువ చేసి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంకల్పించి ప్రత్యేకంగా
'సంకల్ప రథం' ను రూపొందించి, రాష్ట్ర హెరీం శాఖామాత్యులు చేతులు మీదుగా ప్రారంభించి నట్లుగా జిల్లా ఎస్పీతెలిపారు. ఈ సంకల్ప రథంతో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకొని వచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా రోజూ ఒక మండ లాన్ని సందర్శించి, స్థానిక పోలీసు స్టేషను అధికారి మరియు సిబ్బంది సహకారంతో ఉదయం కళాశాలల్లో వాహనాన్ని నిలిపి,
విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించనున్నామన్నారు. అదే విధంగా సాయంత్రం సమయాల్లో అదే మండ లంలోని ముఖ్య ప్రాంతం లేదా కూడలిలో వాహనాన్ని నిలిపి, ప్రజలకు, యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ వారిలో చైతన్యం నింపుతున్నామన్నారు. జనవరి1 నుండి మే14 వరకు జిల్లా వ్యాప్తంగా 155 స్కూల్స్ ను సందర్శించి, 32,226 మంది విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను
వివరించి, వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా 190 ప్రాంతాలు/కూడళ్ళలో'సంకల్ప రథం'తో 18,953 మంది ప్రజలకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, అవగాహన కల్పించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఇందుకు సంబంధించి ఒక షెడ్యూలు ను రూపొందించడం జరిగిందన్నారు. షెడ్యూలు ప్రకారం స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతీ రోజూ ఒక మండలంలోని ఒక కళాశాల, ముఖ్య కూడలిలో వాహనాన్ని నిలిపి, మాదక ద్రవాల వలన కలిగే దుష్ప్రభావాలను వీడియో లు ప్రదర్శించి, వివరించనున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలను సంకల్ప రథం సందర్శించే విధంగా షెడ్యూలు రూపొందించామని, సంకల్ప రథంతో వీడియో లను ఆయా మండలాల్లో ప్రదర్శించి, ప్రజలు, యువతకు రహదారి భద్రత, మహిళల భద్రత, సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పించి, వారిని చైతన్యపర్చనున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.



# ఎలమంచిలి రూరల్ పీ.ఎస్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, పెన్,పవర్, మే 17 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వార్షిక తనిఖీల్లో భాగంగా ఎలమంచిలి రూరల్ పీ.ఎస్ మరియు సర్కిల్ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డిఎస్పీ కృష్ణ చైతన్య, ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, రూరల్ ఎస్సై ఉపేంద్రలు ఎస్పీకి సాదరంగా స్వాగతం పలికారు. తదనంతరం ఎస్పీ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను సమీక్షించారు. దర్యాప్తును త్వరితంగా పూర్తి చేసి చార్జ్షీట్లను వేయాలని ఆదేశించారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, ఎన్.బి.డబ్ల్యూలను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. చెడు నడత కలిగిన వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేసి నేరాలను అరికట్టే దిశగా ముందడుగు వేయాలని సూచించారు. నేషనల్ హైవేలపై వాహనాలు నిలపకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళలు మరియు బాలికలకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడంతోపాటు, అత్యవసర సమయంలో దీన్ని ఉపయోగించే విధంగా ప్రజలకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ సర్కిల్ కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డిఎస్పీ కృష్ణ చైతన్య, ఎలమంచిలి సీఐ ఎస్.ధనుంజయరావు, రూరల్ ఎస్సై ఎం.ఉపేంద్ర, టౌన్ ఎస్సై కె.సావిత్రి, ఎలమంచిలి ట్రాఫిక్ ఎస్సై బి.రామకృష్ణ, మునగపాక ఎస్సై పి.ప్రసాద్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## ఎస్సై శేషగిరికి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "అతి ఉత్కృష్ట మెడల్"



**అనకాపల్లి, పెన్ పవర్, మే 17 :** అనకాపల్లి జిల్లా డీసీఆర్బీలో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శేషగిరికి కేంద్ర ప్రభుత్వం నుంచి "అతి ఉత్కృష్ట మెడల్" లభించింది. ఈ అవార్డు ఉమ్మడి విశాఖ జిల్లా పోలీస్ స్టేషన్లలో ఆయన అందించిన సుదీర్ఘ, నిష్ఠాభరిత సేవలకు గుర్తింపుగా ఇవ్వబడింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, శేషగిరికి పతకాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి పాల్గొన్నారు. ఈ అవార్డును అందుకున్న సందర్భంగా పోలీసు అధికారులు, జిల్లా పోలీసు అధికారుల సంఘ సభ్యులు శేషగిరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## పోలీసులు ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమం





**అనకాపల్లి, పెన్ పవర్, మే 17 :** "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పోలీసులు శ్రమదానం- పరిశుభ్రతకు నాంది పలికారు.

అనకాపల్లి, మే 17న ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత ఎంతగానో అవసరమనే దృక్పథంతో, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ శ్రమదాన కార్యక్రమానికి ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రికార్డు గదులు మొదలైన ప్రాంతాలను శుభ్రపరిచారు. చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న కలుపును తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ "స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాదని, ప్రతి ఒక్కరికి పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించటం పోలీసుల బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ నివాస ప్రాంతాలు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక డస్ట్బిన్లు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే సూచనలు, మొక్కలు నాటడం వంటి పలు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ ఏ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, లక్ష్మీ, గఫూర్, రమేష్, రామకృష్ణారావు, మన్మధరావు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, ఆదినారాయణ, అంజి బాబు, కార్యాలయ సూపరింటెండెంట్ గిరి తదితరులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్వచ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, మే 17 :** పర్యావరణం పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా గోపాలపట్నం 91వ వార్డు, శ్రీరామ్ నగర్ లో పాండా కోటార్స్ మరియు నార్త్ రైల్వే కోటార్స్ ను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు సందర్శించి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ భారత్ కార్యక్రమం లో పాల్గొన్న ప్రజలు, ముఖ్య నాయకులతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, వేసవికాలంలో డిహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు ప్రజలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను, సూచనలను బీట్ ది హీట్ అనే కార్యక్రమం ద్వారా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, వార్డు నాయకులు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ం

## బెహరా భాస్కరరావుకు ధన్యవాదాలు తెలిపిన కంపరపాలెం ప్రజలు





**గోపాలపట్నం, పెన్ పవర్, మే 17 :** జీవీఎంసీ 92వ వార్డు, కంపరపాలెం కొత్త అమ్మవారి గుడికి మరియు శ్రీ కొత్తమాంబ అమ్మవారి ఆలయం వరకు రోడ్డు నిర్మించవలసిందిగా కంపర పాలెం ప్రజలు భాస్కరరావు కలిసి విన్నవించగా వారి కోరిక మేరకు అధికారులతో మాట్లాడి శ్రీ కొత్తమాంబ అమ్మవారి ఆలయం వరకు తారు రోడ్డు వేయించడం జరిగినది. అందుకు గ్రామస్తులందరూ బెహరా భాస్కరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపర కోటేశ్వరరావు, గొంతిన నాగరాజు, అట్టా శంకర్, కంచిపాటి మురళి,కంపర రామకృష్ణ, గవర రమణ, కంచిపాటి శంకర్, సాలాపు రమణ, కంపర కనకరాజు, గొద్దు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి. వెంకటరాజు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ ఊబ పాలం గ్రామంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి వెంకటరాజు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, నీటి పరిరక్షణ, వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని, అలాగే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, జలవనరులను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి పుష్ప, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మండి భూషణం, ఉపాధ్యాయులు కిట్లంగి పెద్దబ్బాయి,కిట్లంగి చిరంజీవి, మరియు స్ట్రైక్కింగ్ ఫోర్స్ మరియు బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీ.బీ.ఎస్.సీ 10 క్లాస్ ఫలితాల్లో సత్తా చాటిన స్వాతి రిషిక




**చోడవరం పెన్ పవర్ మే 17:**అనకాపల్లి జిల్లా లో ప్రధమ స్థానం సాధించిన పూసర్ల స్వాతి రిషిక సీ.బీ.ఎస్.సి పదవ తరగతి ఫలితాల్లో చోడవరం కు చెందిన పూసర్ల స్వాతి రిషిక(డి/ఆఫ్ పూసర్ల సందీప్) 96.8% తో అనకాపల్లి జిల్లా లో ప్రధమ స్థానం సాధించి సత్తా చాటింది...

అనకాపల్లి ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ లో విద్యాభ్యాసం చేస్తున్న స్వాతి రిషిక మాట్లాడుతూ స్కూల్ లో టీచర్ల బోధనతో పాటు తన తల్లిదండ్రుల ప్రోత్సాహం వలనే ఈ మార్కులు సాధించగలిగానని తెలిపారు...

భవిష్యత్ లో ఇలాగే మరిన్ని విజయాలు సాధించి చోడవరం పట్టణం కు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ పలువురు పట్టణ వాసులు తమ అభినందనలు తెలియజేసారు

# ఆర్ఓబి పనులను పర్యవేక్షించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, మే 17 :** నేషనల్ హైవే, ఎన్.ఏ.డి కొత్త రోడ్డు నుంచి కాకాని నగర్ మధ్యన వి.ఎం.ఆర్.డి.ఏ చేపట్టిన ఆర్ఓబి పనులను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఆగిపోయిన పనులను ఈ కూటమి ప్రభుత్వంలో పూర్తిచేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు.

# జనసేన కోటాలో లింగమనేని

**గుంటూరు, మే 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి

ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.

# దుర్గగుడిలో అడగడుగునా దోపిడీ

**విజయవాడ, మే 17, పెన్ పవర్:**
బెజవాడ దుర్గమ్మ.. ఎంతోమందికి ఆరాధ్య దైవం. అమ్మవారి దర్శనం కోసం ఏపీలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా.. వేరే రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. కానీ.. అమ్మవారి సన్నిధిలో దోపిడీ చూశాక ముక్కున వేలేసుకుంటున్నారు. కొండపైకి వెళ్లడం మొదలు.. కిందకు వచ్చేదాకా భక్తులను దారుణంగా దోచుకుంటున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి.. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం. కానీ ఇప్పుడు దోపిడీకి కేంద్రంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా అక్కడ వ్యాపారులు, సిబ్బంది భక్తుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొండపైకి ఎక్కడం మొదలు.. కిందకు దిగే వరకు.. ప్రతీచోట డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అమ్మవారి కొండపైకి వెళ్లడానికి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. కానీ.. అవి సరిపడా లేవు. ఎప్పుడో వస్తున్నాయి. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో.. భక్తులు వేడికి తాళలేక.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వారధి కింద నుంచి కొండపైకి వెళ్లడానికి సెవెన్ సీటర్ వాహనాలను నడుపుతున్నారు. వీటిల్లో ఎక్కించడానికి అక్కడ విధులు నిర్వహించే ఆలయ సిబ్బంది సహకరిస్తున్నారు. అటు ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఉండే సిబ్బంది కూడా.. భక్తుల వాహనాలకు ఆంక్షలు పెడుతున్నారు. కానీ.. కొండపైకి వచ్చే ప్రైవేటు వాహనాలను మాత్రం ఆపడం లేదు. వీటిల్లో ఒక్కో భక్తుడి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారుఏదోలా కొండపైకి వచ్చిన భక్తులు.. అక్కడా దోపిడీకి గురవుతున్నారు. సాధారణంగా రూ.20 ఉండే వాటర్ బాటిల్‌ను రూ.30కి విక్రయిస్తున్నారు. ఇందేటని ప్రశ్నిస్తే.. ఇష్టం ఉంటే కొనుక్కో.. లేదంటే లేదు.. అని గద్దిస్తున్నారు. కూల్ డ్రింక్స్ విక్రయాల పరిస్థితి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కొండపైన ఫొటోలు తీసేవారు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా కాకుండా.. అమ్మవారి కొండపైకి ఎక్కడానికి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. వృద్ధులు,



వికలాంగులు, చిన్న పిల్లలు, వారి తల్లిదండ్రులను లిఫ్ట్‌లో పైకి తీసుకెళ్లాలి. కానీ.. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డబ్బులు వసూలు చేసి.. లిఫ్ట్‌లో ఎక్కిస్తున్నారనే ఆరోపమలు ఉన్నాయి. ఇటు కొండపైనుంచి కిందకు దిగడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో బస్సులు సరిపోవడం లేదు. దీంతో ప్రైవేటు వాహన యజమానులు అక్కడికి వచ్చి.. భక్తులకు మాయమాటలు చెప్పి.. వాహనాల్లో ఎక్కిస్తున్నారు. ఇలా ప్రతీచోట.. భక్తులు దోపిడీకి గురవుతున్నారు. అక కొండపైకి ఎక్కాక.. గతంలో మాదిరిగా లేదు. ఏది ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. దర్శనం తర్వాత భక్తులు బయటకు రావడానికి కూడా సరైన మార్గం లేదు. లడ్డూ ప్రసాదం ఎక్కడ విక్రయిస్తారో తెలియక చాలామంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. సిబ్బందిని అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పిస్తారు. ఇక్కడైతే.. మామూలు దోపిడీ లేదు. ఒక్కో భక్తుడి దగ్గర ఆలయ అధికారులు రూ.40 తీసుకొని టోకెన్ ఇస్తున్నారు. కానీ.. తీరా అక్కడికి వెళ్లాక రూ.100 ఇస్తేనే తలనీలాలు తీస్తున్నారు. ఇవ్వకపోతే.. బూతులు తిడుతున్నారు. ఆగమాగం తలనీలాలు తీస్తున్నారు. పుట్టు వెంట్రుకలు అయితే.. ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారు.

# ఉద్యోగుల బదిలీకి మార్గదర్శకాలు...

**విశాఖపట్టణం, మే 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 16 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న ఆంక్షల్ని సడలించారు. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు. ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు.

మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు.

ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్‌గా పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు. ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు.

ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు. మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి**

పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు. బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు. దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు. ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి.

**ఏజెన్సీలకు ప్రాధాన్యత..**

నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్–ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.

ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది.

ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి.

ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో... బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

ఉద్యోగ సంఘాల నేతలకు అవకాశం

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి నేతలకు మూడు టర్మ్‌లకు మినహాయింపు ఉంటుంది. ఆఫీస్ బేరర్లకు మూడు విడతలు పూర్తయ్యే వరకు లేదా ఒకే స్టేషన్లో 9 ఏళు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్ఓడిలకు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది. ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్ధనలు పరిశీలించి ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత విభాగాధిపతులపై ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే వాటిని తీవ్రంగా పరిగణిస్తారు

## మెట్రో రైలు ప్రాజెక్టులపై ముందడుగు

**విశాఖపట్టణం, మే 17, పెన్ పవర్:** ఏపీలో మెట్రో రైలు ప్రాజెక్టులపై కీలక ముందడుగు పడింది. పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో ఎండీ సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశానికి కేఎఫ్ డబ్లు, ఏఎఫ్ డీ, ఏడీబీ, ఎన్డీబీ, ఏఐఐబీ, జైకా, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు హాజరయ్యారు. వీరంతా విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్స్ ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విశాఖ మెట్రోకి 6వేల 100 కోట్లు, విజయవాడ మెట్రోకి 5వేల 900 కోట్ల రుణం సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో త్వరలో రెండు మెట్రో రైల్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. దీనికి సంబంధించి విశాఖ, విజయవాడలో మెట్రో రైల్ ఏర్పాటు చేయాలని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోయింది. గత ఐదేళు ఈ ప్రాజెక్ట్ గురించి ఎవరూ పట్టించుకోలేదు. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మెట్రో రైల్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించి విదేశీ బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో త్వరలో మెట్రో రైలు పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. తక్కువ వడ్డీకి ఎవరైతే రుణాలు ఇస్తారో వారితో చర్చలు జరిపి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని ప్రాజెక్ట్లను పూర్తి చేయాలని భావిస్తున్నారు. మెట్రో రైలు వెళ్లే ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతానికి మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రుణాలు ఇచ్చేందుకు %ఖఖీఔ, ాఖీణ, ాణదీ, చీణదీ, ా××దీ, జీ×జూా%, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. విశాఖ మెట్రో రైలుకి 6100 కోట్లు, విజయవాడ మెట్రో రైలుకి 5వేల 900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. తక్కువ వడ్డీకి ఎవరైతే లోన్ ఇస్తారో ఆ బ్యాంక్ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సమన్యాయం ఎక్కడ అంటున్న జనసైనికులు



**విజయవాడ, మే 17, ( పెన్ పవర్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదవుల విషయంలో అందరికీ సమాన న్యాయం చేయలేకపోతున్నారంటున్నారు.
కేవలం కొందరికే పదవులు దక్కడంతో మిగిలిన వారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. పార్టీ నాయకత్వంతో టచ్ లో ఉన్నావారితో పాటు ఎంపిక చేసిన కొందరికే నామినేటెడ్ పదవులు లభిస్తున్నాయంటున్నారు. ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో బీసీలకు, శెట్టి బలిజ సామాజికవర్గాలకు దక్కింది తక్కువేనని అంటున్నారు. ఎక్కువగా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకే పదవులు ఇవ్వడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. గత ఎన్నికల్లో అన్ని సామాజికవర్గాలు కలసి పని చేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందన్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినప్పటికీ తమకు టిక్కెట్లు దక్కకపోయినా తాము చెప్పిన వారికి సీట్లు రాకపోయినా పార్టీ కోసం, పవన్ కల్యాణ్ కోసం పనిచేశామని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేసే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న అసహనం ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ మిగిలిన సామాజికవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాపు సామాజివర్గమే గత ఎన్నికల్లో గెలిపించలేదని, కులాలు, మతాలకు అతీతంగా పనిచేయబట్టే అంతటి అద్భుతమైన విజయాన్ని సాధించామని అంటున్నారు. సోషల్ మీడియాలోనూ ఎక్కువగా ఈ ఎంపికపై వ్యతిరేకంగా పోస్టులు కనిపిస్తున్నాయి.. పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ మాటలు ఆచరణలో కనిపించడం లేదంటున్నారు. నిజంగా క్షేత్రస్థాయిలో పని చేసిన వారికి పదవులు ఆశించకుండా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షతోనే కసితో పనిచేశామని చెబుతున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల భర్తీ చూసిన వారికి ఎవరికైనా కాపులకు అధిక ప్రాధాన్యత మిస్తున్నట్లు స్పష్టంగా కనిపించడంతో మిగిలిన సామాజికవర్గాలు కొంత గుర్రుగా ఉన్నాయి. అయితే భర్తీ కావాల్సిన పోస్టులు చాలా ఉన్నాయని, దశలవారీగా అందరికీ అవకాశం కల్పిస్తామని పార్టీ నాయకత్వం చెబుతుంది. మొత్తం మీద పదవుల పంపకం మాత్రం జనసేన పార్టీలో కాక రేపుతుంది. వన్ బై వన్ వరసగా అందరికీ పోస్టులు దక్కుతాయని పవన్ కల్యాణ్ కూడా హామీ ఇస్తున్నారు. అంతవరకూ ఓపిక పట్టాలని కోరుతున్నారు.

# నేతలను నిలుపుకొనేది ఎలా



**విజయవాడ, మే 17, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి. కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్ష్మని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, చైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# లక్నోతో మ్యాచ్‌కు గుజరాత్ స్పెషల్ జెర్సీ.. ఎందుకంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో భాగంగా గురువారం (మే 22) గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జయింట్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ లో గిల్ సేన సరికొత్త జెర్సీలో మైదానంలోకి దిగబోతుంది. లావెండర్ కలర్ లో ఉన్న గుజరాత్ కొత్త జెర్సీ క్రికెట్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు.. క్యాన్సర్ రోగులను ఆదుకునేందుకు ఇది తమ ప్రత్యేక ప్రచారమని తెలుస్తుంది. లావెండర్ రంగు జెర్సీ ధరించి గుజరాత్ ఆటగాళ్లు గత సీజన్ లో సన్ రైజర్స్ పై మ్యాచ్ ఆడారు. ఈ సారి అదే జెర్సీతో లక్నోపై మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. లావెండర్ సాధారణంగా అన్నవాహిక క్యాన్సర్‌కు రంగు. కానీ ఇప్పుడు ఇది అన్ని రకాల క్యాన్సర్‌లకు ఉపయోగిస్తున్నారు. లావెండర్ జెర్సీని ధరించి గతంలో ఢిల్లీ డేర్‌డేవిల్స్ జట్టు కూడా ఆడింది. 2015 సీజన్‌లో మాజీ భారత స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ నేతృత్వంలో ఈ జెర్సీలో మ్యాచ్ ఆడింది. స్వయంగా క్యాన్సర్‌ను జయించిన యువరాజ్ సింగ్ చొరవతో ఢిల్లీ జట్టు లావెండర్ జెర్సీ ధరించి క్యాన్సర్‌పై

ప్రచారం నిర్వహించింది. లీగ్ దశలో హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్ ఆడుతోన్న గుజరాత్ టైటాన్స్.. సరికొత్త జెర్సీలో కనిపించనుంది. ప్రస్తుత సీజన్ లో గుజరాత్ టైటాన్స్ హవా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్ ల్లో 8 విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఈ టోర్నీలో గిల్ సేన మరో మూడు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఒక మ్యాచ్ గెలిచినా ప్లే ఆఫ్స్ చేరడం గ్యారంటీ. రెండు మ్యాచ్ ల్లో గెలిస్తే టాప్ 2 లో నిలవొచ్చు. గుజరాత్ తమ తదుపరి మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆదివారం (మే 18) తలపడనుంది. ఆ తర్వాత సొంతగడ్డపై లక్నో సూపర్ జయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడుతుంది.

# వెస్టిండీస్ క్రికెట్ షాకింగ్ నిర్ణయం.. రెండేళ్లు టెస్ట్ ఆడకపోయినా కెప్టెన్సీ బాధ్యతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ మెన్స్ టెస్ట్ జట్టుకు ఆ దేశ క్రికెట్ బోర్డు కొత్త కెప్టెన్ ను ఎంపిక చేసింది. టెస్ట్ కెప్టెన్సీ నుంచి క్రెయిగ్ బ్రాత్‌వైట్ గత నెలలో వైదొలిగాడు. దీంతో అతని స్థానంలో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆల్ రౌండర్ రోస్టన్ ఛేజ్ ను టెస్ట్ కెప్టెన్ గా శనివారం (మే 17) అధికారికంగా ప్రకటించింది. ఛేజ్ రెండు సంవత్సరాలుగా టెస్ట్ క్రికెట్ ఆడకున్నా ఈ స్పిన్ ఆల్ రౌండర్ కే కెప్టెన్సీ పగ్గాలు అప్పగించడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రెయిగ్ బ్రాత్‌వైట్ స్థానంలో ఛేజ్ టెస్ట్ పగ్గాలు చేపడతాడు. 2021 లో టెస్ట్ కెప్టెన్సీ చేపట్టిన బ్రాత్‌వైట్ తన నాలుగేళ్ల కెప్టెన్సీకి గుడ్ బై చెప్పాడు. రోస్టన్ ఛేజ్ మార్చి 2023లో దక్షిణాఫ్రికాపై తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. రెండు సంవత్సరాలుగా సుదీర్ఘమైన ఫార్మాట్‌కు దూరంగా ఉన్న అతను తిరిగి జట్టులోకి రావడమే కాకుండా కెప్టెన్సీకి ఎంపికయ్యాడు. 2023 నుండి వెస్టిండీస్ 13 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. అయితే చేజ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌గా పరిగణించలేదు. జూన్, జూలైలలో ఆస్ట్రేలియా వెస్టిండీస్ లో మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నుంచి ఛేజ్ తన కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరిస్తాడు. జూన్ 25 నుండి బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ తో సిరీస్ ప్రారంభమవుతుంది. 2016 నుంచి ఛేజ్ వెస్టిండీస్ టెస్ట్ క్రికెట్ లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 49 టెస్టుల్లో 26.33 సగటుతో 2265 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్ లో 85 వికెట్లు పడగొట్టాడు. క్రికెట్ వెస్టిండీస్ జస్టిన్ గ్రీవ్స్, జాషువా డా సిల్వా, జాన్ కాంప్‌బెల్, జోమెల్ వారికన్, టెవిన్ ఇమ్లాచ్, రోస్టన్ చేజ్‌లను టెస్ట్ కెప్టెన్సీ అభ్యర్థులుగా షార్ట్‌లిస్ట్ చేసింది. తీవ్రమైన పరిశీలన తర్వాత, అధికారులు రోస్టన్ చేజ్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించాలని నిర్ణయించారు.



# క్యాపిటల్స్ మాస్టర్ ప్లాన్ ఫలిస్తుందా.. మరో ప్రయోగానికి రాహుల్ రెడీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్ర ఒత్తిడిలో కనిపిస్తోంది. తొలి నాలుగు మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ బెర్త్ రేస్ లో అందరి కంటే ముందున్న ఢిల్లీ.. ఆ తర్వాత వరుస ఓటములు ఆ జట్టును కృంగదీశాయి. తొలి నాలుగు మ్యాచ్ ల్లో విజయం సాధించిన అక్షర్ సేన.. ఆ తర్వాత జరిగిన 7 మ్యాచ్ ల్లో రెండే గెలిచింది. ప్లే ఆఫ్స్ కు చేరాలంటే ఢిల్లీకి మిగిలిన మూడు మ్యాచ్ ల్లో రెండు విజయాలు తప్పనిసరి. మూడు మ్యాచ్ లు కూడా ముంబై, పంజాబ్, గుజరాత్ లాంటి జట్లతో ఉండడంతో కఠిన పరీక్ష తప్పేలా కనిపించడం లేదు. జట్టులో ఇప్పటికే నలుగురు ఫారెన్ ప్లేయర్లు దూరం కావడం ఆ జట్టుకు కోలుకోలేని దెబ్బ. ఆస్ట్రేలియా యువ సంచలనం జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ తో పాటు స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఈ సీజన్ ఐపీఎల్ కు అందుబాటులో ఉండదని అధికారికంగా తన నిర్ణయాన్ని తెలిపాడు. ఢిల్లీ క్యాపిటల్స్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్న ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్ కోసం ఇండియాకు రావట్లేదని తెలిపాడు. డుప్లెసిస్ తో పాటు సహచరుడు డెనోవన్ ఫెరారా మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ఒకే సారి నాలుగు ఫారెన్ ప్లేయర్లను దూరం చేసుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ కష్టాల్లో పడింది. జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, డుప్లెసిస్ దూరం కావడంతో ఇప్పుడు ఢిల్లీ ఆశలన్నీ ఆ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పై పడింది. రాహుల్ ను ఢిల్లీ జట్టు ఓపెనర్ గా ప్రమోట్ చేయాలనీ భావిస్తోందట. కేఎల్ ఓపెనర్ గా బరిలోకి దిగడం దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఈ సీజన్ లో రాహుల్ ఎక్కువగా నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఒకసారి ఓపెనర్ గా.. రెండు సార్లు మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. గతంలో ఓపెనర్ గా రాహుల్ కు అద్భుతమైన రికార్డ్ ఉంది. దీంతో కేఎల్ ను ప్లే ఆఫ్స్ ముందు కీలక మ్యాచ్ లకు ఓపెనర్ గా పంపించాలని చూస్తోంది. క్రీజ్ లో కుదురుకుంటే రాహుల్ అలవోకగా భారీ ఇన్నింగ్స్ ఆడగలడు. దీంతో ఢిల్లీ ఆశలన్నీ రాహుల్ పైనే పెట్టుకుంది. ఈ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన 11 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్ లు పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తో ఆడనుంది. రీ షెడ్యూల్ లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ తమ తొలి మ్యాచ్ ను ఆదివారం (మే 18) గుజరాత్ టైటాన్స్ తో ఆడనుంది.

## కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది



# ఆ సినిమా తమన్నాకి లాభమే కానీ..?

సినిమాల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ తమన్నా లీడ్ రోల్ ఛాన్స్ లు అందుకుంటుంది అంటే ఆమె టాలెంట్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. కెరీర్ లో ఒకప్పుడు స్టార్స్ తో నటించి సత్తా చాటిన తమన్నా కొన్నాళ్లు బాలీవుడ్ లో కూడా సందడి చేసింది. ఐత్ సౌత్ లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ వేరు. అందుకే ఇక్కడే సినిమాలు చేస్తూ వస్తుంది. సీనియర్ హీరోలతో జత కడుతూ అలరిస్తుంది మిల్కీ బ్యూటీ. ఐతే తమన్నా ఈమధ్యనే ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అశోక్ తేజ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు కథ, కథనం, డైరెక్షన్ సూపర్ విజన్ అన్నీ తానై ఉన్నాడు సంపత్ నంది. ఈ సినిమా నిర్మాణంలో కూడా అతను భాగమని తెలిసిందే. ఉన్నంతలో ఓదెల 2 మీద మంచి బజ్ ఏర్పరచడమే కాకుండా అలాంటి సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ ని మెప్పించేలా చేశారు. ఐతే తమన్నా ఈ సినిమాను చేయడం వల్ల ఆమె ప్లస్సే అయినట్టుగా చెప్పొచ్చు. ఓదెల 2 కమర్షియల్ గా కూడా ఓకే అనిపించేసింది. సో తమన్నాతో ఇలాంటి ప్రయోగాలు చేయొచ్చు అనే విధంగా ఓదెల 2 తో ప్రూవ్ అయ్యింది. ఇప్పటివరకు తమన్నా ఇలా సోలోగా సింగిల్ హ్యాండెడ్ గా సినిమా అటెంప్ట్ చేయలేదు. ఈ తరహా కథలను ఒకప్పుడు అనుష్క చేసింది.. ఈమధ్య సమంత కూడా ఇలాంటి ప్రయత్నాలు చేసి మెప్పించింది. సో ఇప్పుడు తమన్నా కూడా డిఫరెంట్ కథలతో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేస్తే ప్రేక్షకులు ఆదరించేలా ఉన్నారు. ఎలాగు కంటెంట్ ఉన్న సినిమాలకు కాస్టింగ్ ఎవరన్నది చూడరు. అక్కడ కొత్త వాళ్లు ఉన్నా ఆడియన్స్ సినిమాను ఎంకరేజ్ చేస్తారు. అదే తమన్నా లాంటి హీరోయిన్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తే తప్పకుండా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు. ఓదెల 2 వల్ల తమన్నాకి చాలా వరకు బెనిఫిటే జరిగింది. నెక్స్ట్ కూడా ఆమె ఇలాంటి కథలను చేసేందుకు డేర్ చేస్తుందని చెప్పొచ్చు. సో కమర్షియల్ సినిమాలు, స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఇక మీదట తమన్నా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు బెటర్ ఆప్షన్ అవుతుందని చెప్పొచ్చు. ఇది తమన్నాకి మంచి లాభమే చేకూరేలా చేస్తుంది. ఓదెల 2 తర్వాత తమన్నా వేసే నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఆమె ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com